నాలుగవ సంపుటము] [మూడవభాగము.

# గ్రంథాలయ సర్వస్వము.

ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘపక్షమున సంవత్సరమునకు ఆరు భాగములు చొప్పున ప్రకటింపఁబడు గ్రంథము.

పరబ్రహ్మాత్మికాం దేవీం ♦ భుక్తిముక్తిఫలప్రదాం
ప్రణమ్యస్తౌమితామేవ ♦ జ్ఞానశక్తింసరస్వతీం.

కార్యస్థానము : బెజవాడ.

విషయసూచిక.


తల్లి (పద్యములు) ౯౩
— బెల్లంకొండ రఘవరావుగారు.
నిజమైన భార్య ౯౪
— అక్కిరాజు ఉమాకాంతంగారు.
సౌభాగ్యలక్ష్మి (పద్యములు) ౯౯
— ముత్తినేని వేంకటచెన్న కేశవులుగారు.
జట్టుపెద్ద - అతని బాధ్యత ౧౦౧
— వేణుతురుమిల్లి శ్రీరామారావుగారు.
బాలభటోపాధ్యాయశిబిరము - తిరుత్తని ౧౦౨
— ౧ బూదూరు రామానుజులురెడ్డిగారు.
— ౨ మొక్క నాగేశ్వరరావుగారు.
తత్వము ౧౦౭
— అక్కిరాజు రాఘవరావుగారు.
సప్తమఆంధ్రగ్రంథాలయసభ ౧౦౮
ఆహ్వానసంఘాధ్యక్షునిఉపన్యాసము ,,
అధ్యక్షోపన్యాసము ౧౧౦
ఆంధ్రదేశగ్రంథాలయసంఘ వృత్తాంతము ౧౧౭
తీర్మానములు ౧౨౩
చిన్నకథ ౧౨౬
శ్రీ నారాయణతీర్థులు ౧౨౮
— పంచాగ్నుల దక్షిణామూర్తిశాస్త్రిగారు.
భరతమాతృ స్తుతి ౧౩౨
— కోటమర్తి చినరఘుపతిరావుగారు.


చిత్ర పటములు.


శ్రీ నారాయణతీర్థులవారు ౧౨౮


బెజవాడ వాణీ ముద్రాక్షరశాలయందు బి. కే. స్వామిచే ముద్రింపఁబడియె.

వార్షికమూల్యము. రు ౩-౦-౦.] ౧౯౨౦. [విడిభాగము వెల రు ౦-౮-౦.

# రాజపోషకులు

శ్రీ శ్రీరాజా రావు వేంకట కుమారమహీపతి సూర్యారావు బహద్దరుగారు
శ్రీ శ్రీరాజా నాయని వేంకటరంగారావు బహద్దరుగారు
శ్రీ శ్రీ బెల్లంకొండ రాఘవరావుగారు, అగ్రహారందారు

# పోషకులు

శ్రీ శ్రీరాజా మోతే గంగరాజుగారు
శ్రీ శ్రీరాజా గోవిందకృష్ణయాచేంద్ర బహద్దరుగారు
శ్రీ శ్రీరాజా కోటగిరి వేంకటకృష్ణారావు బహద్దరుగారు
శ్రీ శ్రీరాజా చెలికాని లచ్చారావుగారు
శ్రీ ముద్దుల రామయ్యగారికుమారుడు వేంకటచిన్నరాజు శ్రేష్ఠిగారు
చిగురుపాటి వేంకటసుబ్బారావుగారు
బాడి వేంకటకృష్ణయ్యగారు
శ్రీ లక్ష్మీకాంత పుస్తకభాండాగారము, కొప్పెరప్పాడు
నాళం కృష్ణారావుగారు
కుప్పా శ్రీరామశర్మగారు
పొణకా పట్టాభిరామారెడ్డిగారు

# అభిమానులు

అనుసుమిల్లి గోపాలకృష్ణయ్యగారు, ప్రొప్రైటరు
పెద్దిభొట్ల వీరయ్యగారు, బి.ఏ., బి.యల్.
అయ్యదేవర కాళేశ్వరరావుగారు, బి.ఏ., బి.యల్.
సూరి వేంకట నరసింహశాస్త్రిగారు, బి.ఏ.
గూడూరి లక్ష్మణరావుగారు, బి.ఏ.
అద్దంకి సత్యనారాయణ శర్మగారు
బొడ్డపాటి హనుమంతరావుగారు
చట్టి నరసింహారావుగారు

RSVM01 A118



శ్రీ నారాయణతీర్థులు.

RSVM01 A116

౬3

పరబ్రహ్మాత్మికాం దేవీం ♦ భుక్తిముక్తిఫలప్రదాం
ప్రణమ్య స్తౌమి తామేవ ♦ జ్ఞానశక్తిం సరస్వతీం.

నాల్గవ సంపుటము.

# గ్రంథాలయ సర్వస్వము.

మూడవ భాగము.

## తల్లి.

తోడుగా గాదస్తాము - తోడ నేనుంటాను
అమ్మనోడని చెప్పి - నమ్మకం కలిగించి
వచ్చినట్టేవచ్చి - ఉండినట్టేఉండి
మళ్లీ మాడంగాని - మాయమైనారు
కంటికొక్కరుగాని - కనపడరైరె!
ముందుగానన్నంపి - మోసగించారు
చేరవలసినవోటు - చాలదూరమ్మంది
ఏదిక్కు చూచినా - ఎవరుకనిపించరే!
తల్లిపోదామంటు - మనసులో అనుకుంటే
...డదము లేదు - కారణమ్మేమిటో!
...కుండ - కాల్లీడ్చుకుంటూ
...నే - ఏకాకినైతినే!
...టి - ఘోరకష్టాలెల్ల
...గుండెలు - అవిసిపోతవిగా!
...ట్టలన్నెల్ల - కదలించకుండానె
...లేకుండ - తప్పించుకుంటినే
...సేయకుండ - మమ్ముకాలుస్తుంటే
...మనిషైన - అనుకోకపోతినే
...చేటు ... ప్పుడుగాని

కడుపుకుంగినైన - కలగనప్పుడుగాని
అయ్యయోఅనియైన - అనుకోకపోతినే
తనులోనతామెన్నో - తగువులాడేవేళ
ఏవోమాటలుచెప్పి - ఎట్లాతీరిస్తినే!
"నా" అన్నవారెల్ల - ననువీడిపోవ
అనుకొన్న ఆశలు - అడుగంటిపోవ
నేపడ్డకష్టాలు - నేలపాలైపోవ
ఉత్సాహమేరీతి - ఉంటుంది నాకు
నన్నుగన్నో అమ్మ - నిన్ను సేవించగ
నిన్ను పూజించగ - నీకు మొక్కంగాను
తెల్లగాఉండేటి - మల్లెపూవుల నీ
పాదాలమీదను - భక్తితో చల్లంగ
కోరి నీ దీవనలు - కొల్లగాబొందంగ
ఎన్నాళ్లనుండియో - ఏమేమొఅనుకొంటి
కన్నట్టికలలన్ని - కల్లయైపోవునా!
ఒకవేళపోతేను - ఇక నేనుభూమిలో
బ్రతికిబ్రతకకనేమి - మృతినొందడము మేలు
కాబట్టిఓతల్లి - గట్టిగానినమ్మి
లోకులందరికి

చచ్చేదితప్పదు - సత్యమీమాట
బ్రతికేదిమూణ్ణాళ్ళ - పట్టపగలేకాదె!
ఏదిశాశ్వతమమ్మ - ఇందులోతల్లి
బ్రతికినమూణ్ణాళ్లు - పౌరుషమునువీడి
బ్రతికినబ్రతుకెట్లు - మృతికంటెలెస్స!
తామన్నమాటలు - దక్కించుకోలేక
అవసరాలనుబట్టి - ఆడేటివారు
తుంటరులగువారు - ఉంటెఉండేరు.
వారితోనాకేటి - నాదమ్మతల్లి
నన్నుగన్నావమ్మ - నాతల్లినీవు
నీకీర్తియీమూడు - లోకాలలోన
చాటుతానమ్మ నే - మాటిమాటికిని
నీవుపెట్టేబిక్ష - నేనుతింటాను
నీవుచేర్పేభావ - నేనేర్చుకుంటాను
నీవుయిచ్చేగుడ్డ - నేకట్టుకుంటాను
నీకంటెదైవాలు - నాకెందులేరు
కాబట్టినేనెన్ని - కష్టాలకైనా
ఓర్చినింజేరంగ - ఊహించినాను
దయజేసినీదివ్య - దర్శనమునాకు
ఇప్పించగదవమ్మ - ఈశ్వరీనేడు

—బెల్లంకొండ రాఘవరావు.

---

# నిజమైన భార్య

(నా హృదయము అనే పుస్తకమునుండి).

## I

ప్రియురాలా! అగ్నిసాక్షిగా నిన్ను పెండ్లాడితిని. ఇప్పు డగ్నిహోత్రుని శరణు జొచ్చితివి. నా ప్రేమ దృఢమైనది కాదని చెప్పగొనబోయితివా?

* * * *

అగ్నిహోత్రుడా! నా ప్రియురాలి శరీరమును గాల్చగలవు గాని నా ప్రియురాలిని కాల్చలేవు. ప్రియురాలు, ప్రియురాలి శరీరము, ప్రియురాలి సుందరమైన ముఖము అనే భావనలు నీవు కాలవు.

* * * *

భార్యా! నీవు సౌందర్యవతివి. ఎందుకనగా నీగుణములు సుందరములైనవి. నీమనస్సు పరిశుద్ధమైనది. నీచూపులు నిర్మలములైనవి. గుణములులేని సౌందర్య మేదైనా వున్నదేమో గాని నాకదంతా వికారముగా కనబడుతుంది.

* * *

"నేను ప్రేమవంతుడను. నాప్రేమను కొల్చుటకు మానములు లేవు." అని నేను చెప్పగా నా "ప్రేమ అనంతమైనది. నాప్రేమతో మీప్రేమను కొలవవచ్చును." అని ప్రేమస్వరూపము చూపితివి.

* * * *

ప్రేమ అనంతమైనదని చెప్పుచుందువు. అందువలన మరణము నీ ప్రేమతత్వమును మార్చి సాంతమును చేయజాలదని నమ్ముచున్నాను. మరణముగానీ మరియేదిగానీ
తమును సాంతముగా ఎట్లుమార్చగ

* * *

ఓ! నిందిస్తున్నాను. ఈ వై
దిస్తున్నాను. శాస్త్రవేత్తలను నింద
నాభార్య కన్నులెత్తిచూచే ఓమ
యీశాస్త్రము లత్యంతము నింద్య
నావాళ్ళు బద్ధలగుచున్నది. నాభా
లెత్తి చూడదు. ఏ ఆకాశముక్రింద
ద్రమధ్యమున, ఏ యెడారిలో, ఏ

రమందు, ఏ వాయుగోళములో నాభార్యప్రాణి తిరుగుతున్నది? 'అదిగో నీభార్యప్రాణి' అని ఒక్కశాస్త్రమును చూపదు. ఒక్కయంత్రమును చూపదు. రెక్కలుకట్టుకొని, ఎగిరి, ప్రాలి, దుమికి, యీది, దూరి, ప్రాకి పోయి తెచ్చుకొందును. ఆకాశసీమల నంటునట్టి భవనములలో నివసించు దంపతులారా! కొమ్మలలో తిరిగే చిలుకలారా! ఎగిరే పక్షులారా! విశాలముగా పడియున్న పృథివీభూతమా! నాభార్య ప్రాణి యేదీ? అనంతమైన బ్రహ్మాండమందు ఎచ్చటవున్నదో! నాయందలి పంచభూతములు విడివడి వెతకవేమి? నే నింత పనికిమాలిన వాడ నని నేటికి తెలిసినది. నిన్న తరంగములతో పారుచున్న ప్రవాహము నేడు ఇంకిపోయినది. నిన్న చిగుళ్లు, పూత, కాయలతో విజృంభించియుండిన తరువు నేడు ఎండిపోయినది. ఓహూ! ఇంత అస్థిరమైన యీ జీవనమును నేనెందుకు స్వీకరించితిని? నా కిచ్చిన దెవరు? నే నెందుకు నిరాకరించలేను. నా కా స్వతంత్ర మెందుకు లేదు? ఓహూ! నా రొమ్ము పగులబోవుచున్నది గాని పగలదే!!

* * * *

తల్లీ! సర్వమును ప్రేమమయమయిన చూపులతో చూచుచుంటివి. ఇప్పుడు దేనిని చూడవేమి? అదిగో నీవు చిదిమిన గోరంట చెట్టు. అదిగో నీ ప్రతిబింబమును చూపిన అద్దము. అదిగో నీపాదములు తగిలిన త్రోవ. అదిగో నీ వలంకరించిన ఆలయము.

* * * *

అమ్మా! జగత్తు స్వప్నతుల్య మని యిదివరకు అనుకొంటిని. ఇప్పుడు స్వప్నము జగత్తుల్య మని దృఢముగా నమ్ముతున్నాను. ఎందుకనగా నీవు స్వప్నములలో మాత్రమే అగపడుచున్నావు.

* * *

భార్యా! ప్రసవమునకై నీవు నీ ముకడకు పోవునప్పుడు నేను కంట నీరుపెట్టగా 'మరలవచ్చి శిశువును సమర్పించెదనని సంతోషముచేత బాష్పములు విడుస్తున్నారా' అని అంటివి. ఇప్పటికన్నిటి కేమిఅర్థము చెప్పుదును?

* * * *

ప్రేమ అంటే దయ అని అర్థము. నాకిప్పుడు తెలిసినది. నీవలన తెలిసినది.

* * * *

తోటలలో విహరించునాడు, తీర్థములలో గ్రుంకునాడు, సముద్రతీరమున నిల్చిననాడు, నాచేయివదలి నిల్వలేదు. ఏమి అపరాధము చేసితి నని నా చేయి వదలితివి. ఎచ్చటికి పోయితివి?

* * * *

భార్యా! 'మీరూ నేనూఒకటే' నని అంటివి. ఆమాట నన్ను సంతోషపెట్టుటకంటివా? లేకున్న నీవు పోగా నే నెట్లు నిల్చియుంటిని.

* * * *

## II

ఓతిరుణకన్యా! నమస్కారము. మెరుగారు నీ శిరోజముల కాశీర్వచనములు. ఇటురా. నీజన్మము ధన్యమైనది. నీవు ముల్లోకములు తిరుగుచుందువు. నిన్నుచూడగానే సోలిపడిపోవుచున్న నాప్రాణములు లేచి నిల్చున్నవి. నాభార్యావున్నచోటికి పోయి నేనుచెప్పినమాటలు చెప్పితివా అమ్మా. నాభార్య చెప్పినమాటలు మళ్ళీనాకుచెప్పు. ఇదిగో గోరంట పూలు కానుకయిస్తాను. నాభార్య మొదట బయలుదేరిన చోటినుండి దోవచెప్పుతాను.

మనకు దక్షిణమున వక గ్రామ అక్కడ ఒక మేడలో దక్షిణపు సోల్పున నాలుగు గదులున్నవి. ఆయింటికి పో. ఆగదులవరస చూడడానికి ఇంపుగా వుండదు గాని అక్కడ పరిశుభ్రమైన గాలి వస్తుంది. అక్కడ కొంచెముసేపు విశ్రమించు. అడుగులజాడ చూసుకుంటూ పో. రైలెక్కు. ఆస్పత్రిదగ్గర దిగు. తిన్నగా ఆస్పత్రికి పో. వాకిట్లో యెర్రతలగుడ్డ చుట్టుకొని వక కటికివాడుంటాడు. నిన్ను కొట్టవస్తాడు. బ్రతిమాలుకొని వైద్యునిదగ్గరకు పోతానని చెప్పు. పొమ్మంటాడు. వైద్యులు అక్కడ కుర్రవాండ్లు. "ఎట్లా వారిని వైద్యులని తెలుసుకొంటాను? మనదేశ వైద్యలక్షణాలు ఉన్నవా" అని నీకు సందేహము కలుగుతుందేమో సందేహము వద్దు. లాగులు తొడుక్కొని జేబుల్లో లబ్బరు గొట్టాలు వేసుకొని తిరుగుతూ వుంటారు. విక్టోరియావార్డు చూడబోతానను. కొంతసేపటికి పొమ్మంటారు. ఏడవనెంబరు వద్దకు పో. అక్కడ అపరిమితమైన జ్వరం దానివొంటిని కాల్చివేసింది. ఊపిరాడక ఆయాసపడ్డది. బిడ్డలను చూడవలెనని, తల్లినిచూడవలెనని, భర్తను చూడవలెనని, మామనుచూడవలెనని ఎంతో పరితపించింది. ఎందుకులే! అవన్నీ తలచుకొంటే గుండెలు ఉడికిపోయినవి. దేవకన్యలు విమానము తెచ్చిరి. బాధలన్నీ వెనుకకు పోయినవి. రోజా పట్టు చీర కట్టుకొన్నది. బంగారువన్నె పట్టురవిక తొడుగుకొన్నది. విమానము ఎక్కినది. అక్కడినుంచి చూస్తే నీకా దోవ కనబడుతుంది. ఆ దోవవెంట సౌభాగ్యపోయిన లోకమునకు పో.

అక్కడ పూలతోటలలో అందమైన చలువరాతి మేడలు వుంటవి. మణులు చెక్కిన మేడలు వుంటవి. కెంపులు తీర్చిన మేడలు వుంటవి. వజ్రములు తాపిన మేడలు వుంటవి. పోకచెట్లు జుమ్మని తలలు విసరుచుండగా స్ఫటికపుమెట్లపయిన తళతళలాడే మేడలు వుంటవి. చెట్లక్రింద పూలు రాలి వుంటవి. పండుటాకులు రాలివుంటవి. చిన్న కేళాకూళులలో నీరు నలుప్రక్కల ప్రతిబింబములను తాల్చివుంటుంది. పొదరిండ్లు పూలపందిళ్లను తలకట్టుమీదగా తీర్చుకొనివుంటవి. మచ్చలమచ్చల ఆకుచిల్కలు పొదరిండ్లపై నిల్వబడి రెక్కలను దగ్గరికి చేర్చి మరల విప్పుతుంటవి. చిలకలు అరచుచు లేచి వ్రాలుతుంటవి. కొన్నితీగెలు చివరన ఉంగరమువలె తిరిగి పరచిన చిగురుటాకులతో వంగివుంటవి. అక్కడక్కడ చిన్నవాగులవంటి కాల్వలువుంటవి. వాటివొడ్డున అరటిచెట్లవంటి చెట్లువుంటవి. గుబురుగా పెరిగే చెట్లు వుంటవి. ఆకాల్వలలో నల్లకలువలు చెంగలువలు విచ్చి వుంటవి. విచ్చీవిచ్చకవుంటవి. ఇంపుగా తిరుగుతూ చూచిచూచి అలసిన ప్రియాప్రియులు ఆ కాల్వలగట్టున కూర్చొని వుంటారు. కల్వపువ్వులకు దగ్గరగా కూర్చోరుసుమా. అక్కడ తడిగా బురదగా వుండడంవల్ల వొడ్డున పచ్చికమీద కూర్చుంటారు. పూలను, తీగలను, ఆ చోటును ప్రియురాలు చూస్తూవుంటే, మధ్యమధ్యన చల్లగాలివలన ఆమె ముంగురులు కదిలాడి మొగముమీద పడుతుంటవి. సన్ననిచీర చెరగు అంచులు తడబడుతుంటవి. ప్రియుడు ఆమె మొగమువంక చూస్తుంటాడు. కల్వపూవులను మరచిపోతాడు. ఆ కాల్వల వొడ్డునే పోతే బూడిదవన్నె రాళ్ళగుట్టలు వుంటవి. గుట్టలకు కొంచెముదూరమున పెద్ద పచ్చికబయలు వుంటుంది. ఆబయలుకు అన్నిప్రక్కలా పచ్చని గుబుర్లు వుంటవి.

నీటిబుగ్గలలోనుంచి సన్నని ధారలు లేచి పడుతుంటవి. ఆపచ్చికబయలులో జీరాడు మెరుగువెంట్రుకల పాయలు వీపుపై కదలుచుండగా, కన్యలు ఆటలాడుతుంటారు. పాటలు పాడుతుంటారు. అక్కడ కొంచెము సేపు కూర్చుండి చూచుదు. నాభార్య కొరకు అక్కడ వెదకుదునుగాని కనబడదు. నాభార్య అక్కడ లేదు. దేవకన్యలు విమానమును ఆ తోటలోకి తెచ్చి "ఇదిగో ఇది వజ్రాలమేడ. ఇది మణులు చెక్కిన భవనము. అది చలువరాతి మందిరము. ఇవి బంగారుసొమ్ములు. అవి రత్నాలసొమ్ములు. ఇవి సువర్ణవస్త్రములు. ఈ మేడల నివసించు, ఈ వస్త్రములు తాల్చు, ఈ సొమ్ములు ధరించు, అని చెప్పుదురు గాని 'యిప్పుడు ఇక్కడ కాదు విమానము పోనియ్యండి' అనినాభార్య చెప్పును. నాభార్య అక్కడ వుండదు. నేను ప్రక్కనపోనిది నాభార్య అక్కడ వుండదు. ఆతోటలు, ఆకాల్వలు, ఆకేళాకూళులు, ఆపోకవనములు, ఆమేడలు దాటిపో. ఒకచోట సోల్పున నాలుగు గదులగపడుతవి. చలువరాతి మెట్లు లేవు, పాదరింట్లు లేవు, కేళాకూళులు లేవు. పోకవనములు లేవు. ఒక గోరంటచెట్టు వున్నది. పచ్చగన్నేరు చెట్టు వున్నది. ఇంటికి తలుపులు వేసివుంటవి. కిటికీలు తెరిచివుంటవి. ఇన్నాళ్ళ మంగళవారం. బుధవారం, గురువారం, నాభార్యకు అగపడకుండా కిటికివద్ద కూర్చుండు. పాతవి, కొత్తవి, దగ్గర వేసుకొని గుడ్డలను కుట్టి పుస్తకాలపెట్టెకు దగ్గిరగావున్న చిలుకకొయ్యకు తగిలిస్తుంది. అలసట చెందక యింటిని చక్కబెట్టుతుంటుంది.

ఇంటిలో చాలా మట్టుకు శిథిలమైన సామగ్రి కనబడుతుంది. ఇల్లంతా మంగళవారం నాటి రాత్రి చూచుదు. బుధవారం, గురువారం కనబడకుండా చూస్తుందు. మధ్యాహ్నము చదువుకొంటుంది. దశావతారాలపాట మంగళహారతి, సీతసమర్త, ఊర్మిళాదేవినిద్ర, లక్ష్మణమూర్ఛ, ధర్మాంగదచరిత్ర, పల్నాటిబాలచంద్రుని భార్య మాంచాల కథ, త్రిలింగ చిన్నకథలు, తెనుగుతోట, ఈ పుస్తకాలు చదువుకొంటుంది. నీవు కనబడవు. దానికి సిగ్గు. చదవడం మానివేస్తుంది. నీవు నాభార్య చదువును వినకపోదువు. కనుక కనబడకుండా వుందు. మావారిని అడిగి అర్థం చెప్పించుకోవలెనని కొన్ని చోట్ల గుర్తులు పెట్టుకొంటుంది. నన్ను తలచుకొని గౌరీదేవిని పూజించి తినలేక అన్నము తింటుంది. నాపటమును దగ్గర పెట్టుకొని కౌగిలించుకొంటుంది.

ముగ్గుబుట్ట పట్టుకొని పద్మమువలె ముగ్గు తీర్చి దానిమీద నావంటి ఆకారమును వేయబోయి కుదరక తనచేతిని తాను నిందించుకొంటుంది నాపటమును రొమ్ముదగ్గర పెట్టుకొని యీపటమును మాట్లాడేటట్టు చేసెదను, ఊపిరిపోసెదను అని పెదవిదగ్గిర పెదవి పెట్టి ఊదుతుంది. కానిపటము మాట్లాడకపోగా నిట్టూర్పు విడుస్తుంది. ఇదిగో పెద్దఅద్దము. దీనిలో నాముఖమునకు అనుకొని మాట్లాడుతుండిన నాప్రియుని ముఖమును ఎన్నోసార్లు చూస్తిని అనిలేచి అద్దములో చూస్తుంది. కృశించివున్న తనమొగము మాత్రమే కనబడగా అయ్యో అని కూర్చుంటుంది. పైన కడ్డీకి తుమ్మెదపెట్టినగూడు చూసి యీగూటిలోని తుమ్మెద ఊపిరి పోస్తుంది అని కిటికీయెక్కి గూటిదగ్గరికి నాపటమును తీసుకొనిపోగా తుమ్మెద లేచిపోతుంది. ఇక్కో అని నాభార్య దిగుతుంది. మెడలోని పట్టెడబిళ్ళలు దూసి, నాపేరుగా అద్దముమీద అమర్చి, ఒక్కొక అక్షరమును మళ్ళీ దారమునకు గుచ్చి, మెడ

లో పెట్టుకొంటుంది. అద్దములో చూచి — పేరు మెడలో కానరాకపోగా అద్దమును విసుకుతో క్రింద వుంచుతుంది. నాయనా, అమ్మా అనిబిడ్డలను తలచుకొంటుంది. అప్పుడప్పుడు ఈ క్రింది గీతములను పాడుతుంది.

హృతసారమివేందుమండలమ్
దమయంతీవదనాయ వేధసా
కృతమధ్యబిలంవిలోక్యతే
ధృతగంభీరఖనీఖనీలిమా॥
సరసీఃపరిశీలితుంమయా
గమికర్మీకృతనైకనీవృతా
అతిథిత్వమనాయిసాదృశోః
సదసత్ సంశయగోచరోదరీ॥
సేకాంతేమునికన్యాభిః
తత్క్షణోజ్ఝితవృక్షకమ్
విశ్వాసాయవిహంగానామ్
ఆలవాలాంబుపాయినామ్
రజనీతిమిరావకుంఠితే
పురమార్గేఘనశబ్దవిక్లబాః
వసతింప్రియకామినాంప్రియా
స్త్వదృతేప్రాపయితుంక ఈశ్వరః॥
చరన్వనాంతేనవమంజరీషు
నషట్పదోగంధఫలీమజిఘ్రత్
సాకిం? నరమ్యాసచకిం? నరంతా
బలీయసీకేవలమీశ్వరాజ్ఞా

వీనిలో సరసీ అనే శ్లోకమున్నూ, రజనీ అనే శ్లోకమున్నూ చదివేటప్పుడు బిడ్డలపేర్లు మొదటవున్న శ్లోకాలని చాలా కుతూహలపడుతుంది. ఇట్లా కాలము గడుపుతూవుండే స్త్రీని నాభార్య అని తెలుసుకో. ఇట్లా కాలము గడుపుతూవుండే స్త్రీని మాత్రమే నాభార్య అని తెలుసుకోసుమా.

అయితే యీ రెండుగోజులూ నాభార్యను మాటలాడించకు. కొంచెము సేపుచూచి ఆ నాటికిపో. మెరుగారు శిరోజముల కన్యా! నీ కలవాలైన నందనచ్ఛాయల విశ్రమింతువు. కల్పవృక్షముపండ్లు తిందువు. అమృతసరస్సులో నీరు త్రాగుదువు.

దయవుంచి శుక్రవారమునాడు మళ్ళీ నాభార్యవున్న చోటికి పో. పొద్దుననే పోవద్దు ఎండయెక్కి పోవద్దు. జాము, జామున్నర వేళప్పుడు పో. ఆనాడు భర్తృపూజ, లక్ష్మీపూజ దానికి వ్రతములు. తలంటుపోసుకొని వుంటుంది. తడాలున నీవు కిటికీవద్దకు పోయి తొంగిచూడకుసుమీ. బంగారుపలకలవలె వున్న దాని వీపుగాని, చిక్కుతీసుకొంటున్నప్పుడు పిరుగులంటివున్నదాని నల్లని పెద్ద తలకట్టుగాని యితరులు చూడడం దానికే మాత్రమున్నూ ఇష్టముగాదు. ఆదిశేషుని బొమ్మ క్రింద అమరివున్న బిరుసైనకుచ్చుతో తలకట్టు చక్కచేసుకొంటుంది. ఎర్రని పండు కుంకుమతో బొట్టు దిద్దుకొంటుంది. పసుపు ఎరుపు కలగల్పుగావున్న పట్టుచీర కట్టుకొంటుంది. బంగారువన్నె పట్టుమీద చారలు వున్న రవికె తొడుగుకొంటుంది. తూర్పు ముఖ్యముగా మళ్లి గోడకు నాపట మానిస్తుంది. లక్ష్మీప్రతిమను ఏర్పాటుచేస్తుంది. కాళ్లకు పసుపుపూసుకొంటుంది. పొద్దున కోసితెచ్చుకొన్న గన్నేరుపూలతో పూజచేస్తుంది. పాటలు పాడుతుంది. పూజ అయినతరువాత నా పటమును దగ్గరకుచేర్చుకొని.

"అరి యారని అర్ధి నీ ♦ లాలకములు
మెడల బొరలాడ పాయలు ♦ ముడువ వేల
గిలుకు టొడ్డాణ మింత బి ♦ గించి తేల
వగవు పూదండ వెట్టికా ♦ వ్వలు కుమారి!
ఎచటి కేగెదు నోము పే ♦ రేమి చెపుమ
సాంగ పూజావిధాన మే ♦ భంగి జరుగు!

అని చదువుదురే యిప్పుడు చదవరేమి? అని గీతములను స్మరిస్తుంది. ఇట్టి సమయమున

పోయి తలుపు తీయమని పిలువు. స్త్రీకంఠమును గుర్తుపట్టి తహతహతో తలుపుతీస్తుంది "ఇవిగో నీ సుగుణములకు పూలదండలు" అని నామాటలుగా చెప్పి ఇయ్యి. ఈ కమ్మలు, ఈ బంగారుతీగెకంటె ఇయ్యి. ఇది నీభర్త పంపి రనిచెప్పు. అవి తీసుకొంటుంది. కొబ్బరాకుల చాపవేసి కూర్చోండి అంటుంది. నోటార మాట్లాడుతుంది. నిన్ను మర్యాదచేస్తుంది. ఎంతో గౌరవిస్తుంది. నీవు నాభార్య ఆతిథ్యమును పదివేలుగా గ్రహించు. అది భార్యమాత్రమే కాదు సుమా. అది తల్లి; కూతురు; కోడలు; అక్క; చెల్లెలు; వదినె; మరదలు; మనుమరాలు. ఇన్ని ధర్మములతో గూడిన నాభార్య నా కేమిచెప్పుతుందో; బంధువుల కేమిచెప్పుతుందో, బాగా జ్ఞాపకం పెట్టుకొని మళ్లీవచ్చి చెప్పు. దాని అత్త, మరదలు, చూడవస్తారు. ఆలోగా నీవు బయలుదేరి రా. ఇదిగో ఈ కాగితముముక్క యియ్యి. నాకీ భాగ్యతొందరలో వ్రాసిన అక్షరాలు బాగా తెలియవేమో. ఒక్కసారి నీకు చదివి వినిపిస్తాను. అక్కడ నీవు చదివి వినిపించు

"ఒక్కటి అనుకొన్న శరీరములు రెండైనవి
రెండనుకొన్నవి తిరిగి ఒకటే అవుతవి.
ఎందుకంటే వాటిని కలిపే మనస్సులు
రెండూ ఇప్పటికినీ ఒకటిగానే వున్నవి."

## పర్యవసానము.

ఎదుట మెచ్చినది మెప్పు కాదు, చాటున స్మరించినదే సత్యము. మరణానంతరము స్మరించినది మరియు నుత్కృష్టము. బంధుమిత్రులును, మఱియు ముఖ్యముగా తదితరులును తరచుగా స్మరించునట్లు తన జీవితమును నడపినవారిదే జన్మము. పరిణయ మగుటకు స్త్రీ లభించుట సులభము. భార్యయన దగినది దొరకుట దుర్లభము. పైని జెప్పబడినది నిజమైన భార్య కాదా?

---

# సౌభాగ్యలక్ష్మి

౧

చీర కుచ్చెళ్లు మీఁగాళ్లఁ ♦ జెనకియాడఁ
గాలి యందెలు సారెకుఁ ♦ ఘల్లుమనఁగఁ
జిన్నికురు లటునిటు వోయి ♦ చిక్కువడఁగఁ
జెక్కిళులయందుఁ జెమ్మట ♦ చినుకులూరఁ
దేపతేపకు మొగ మింత ♦ త్రిప్పి చూపి
పరుగిడెద వేల? నిలుమ! సౌ ♦ భాగ్యలక్ష్మి!

౨

ఖండితారాతిభట శిరః ♦ కాండ మగుచుఁ
జటుల విక్రమానలశిఖా ♦ పటల మగుచు
మత్కరస్థ మహోదగ్ర ♦ మండలాగ్ర
మతి భయంకర సంగర ♦ ప్రాంగణములఁ-
జెన్ను మీఱిన వేళ నీ ♦ చెలిమిఁ జేసి
నీదు సౌందర్య వార్నిధి ♦ నీఁదినాఁడ
నధర మధురిమఁ జవిచూచి ♦ యలరినాఁడఁ
జెక్కు టద్దముల్ ముద్దిడి ♦ చొక్కినాఁడ
ముంగురులఁ గేల నిమురుచు ♦ మురిసినాఁడఁ
గౌఁగిళుల యందున బ్రొద్దుఁ ♦ గడపినాఁడఁ
బిలువవలసిన పేరులఁ ♦ బిలిచినాఁడఁ
జెందవలసిన సుఖములఁ ♦ జెందినాఁడ
నాడవలసిన యాటల ♦ నాడినాఁడఁ
గట్ట! కర్మసూత్రమొ! కాక ♦ కాలగతియొ?
వచ్చి నిన్నుఁ గొంపోయి పా ♦ పమునఁ బోయెఁ
గూడు నెఱుఁగ నాఁడాదిగఁ ♦ గువలయాక్షి!
నీవు లెఱుఁగ నాఁడాదిగ ♦ నిస్తులాంగి!
బట్ట నెఱుఁగ నాఁడాదిగఁ ♦ బ్రాణపదమ!
నిండి చెక్కిళ్ళఁ గాఱు క ♦ న్నీళ్లతోడఁ
దఱిఁగిపోయిన మోము నం ♦ దమ్ముతోడ

నటునిటులు దూలిపోవు దే ♦ హమ్ముతోడ
నిందునందున నేటి క ♦ న్లెడలయందు
నాఁటనుండి వెదకుచుంటి ♦ నేటికీవు
కానవచ్చితి విరక్తవైనఁ ♦ గాఁగిలింప
నేగుదెంచవు? సందియ ♦ మేమి చెపుము!
ప్రేయసీ! యని యెలుఁగెత్తి ♦ పిలుచుచున్న
ప్రియుని మాటల వీనుల ♦ వినియు నిట్లు
దేపదేపకు మొగమింత ♦ త్రిప్పి చూపి
పరుగిడెదవేల? నిలుము! సౌ ♦ భాగ్యలక్ష్మి.

3

"ఈవు శకుఁడవు కావ? నే ♦ నిన్నినాళ్లు
నుండి నీకండ్లఁ బడకుండ ♦ నుండనింతె
స్వాంతమందు నన్ను గుఱించి ♦ చింతపడవ.
బళిర! యీవాఁడు గన్నులఁ ♦ బడినయంత
మాయమాటల నన్ను మై ♦ మఱవఁ జేయ
నెంచెదవ?" యంచు నామొఱ ♦ నించుకైన
నాలకింపవొ? సందేహ ♦ మందనేల?
అమృతసదృశాంగి! నీకొఱ ♦ కహరహమ్ము
వెలుఁగు నెత్తి నీప్రియుఁ డెట్టు ♦ లేడ్చినాఁడొ
యడిగి తెలిసికొమ్మ! యబ్ధి ♦ కడకుఁబోయి.
యోర్వలేనితనమ్మున ♦ నొకరినొకరు
పాయఁజేసిన క్రూరదై ♦ వమ్ముఁగూర్చి
బాధఁ డెట్టుల గర్జించి ♦ నాఁడొ చెలియ!
యడుగుమా! కేసరీంద్రుని ♦ యెడకు నరిగి.
రమణి! నీవిరహాగ్నిదావాన ♦ ల  న లేఁ
గన్నుమోడ్పక వీఁడెట్లు ♦ క్రాఁగినాఁడొ
యడుగుమా! యుల్ల రేఖని ♦ యెడకుఁబోయి.
కన్నెలాఁడి! వేసారక ♦ నిన్ను వెదక
ఎన్నిచోటుల కాత్మేశుఁ ♦ డేగినాఁడొ
యడుగుమా! సమీరకుమారు ♦ కడకు నరిగి.
పట్టెసాత్తులతో నేమి ♦ పనిలతాంగి?
కన్నుఁగవ గుత్తుక యొడలు ♦ గాల్చు నలిగి
సాబగెతుల మాపియున్నవో ♦ చూడరాదె?
నాతి! నీకొఱ కిన్ని బ ♦ న్నములు పడిన
ప్రియుఁడు పేరెలుంగున నిన్ను ♦ బిలుచుచుండఁ
దేపదేపకు మొగమింత ♦ త్రిప్పి చూపి
పరుగిడెదవేల? నిలుము! సౌ ♦ భాగ్యలక్ష్మి!

౪

ఏలఁగాఁ జాలఁడంచు నీ ♦ వీసడింప
నెందుఁ దక్కువవాఁ డితఁ ♦ డిందువదన!
సప్త సాగర సంవృత ♦ క్ష్మాతలంబు
చారుకీర్తి సితాతప ♦ వారణముగ
నేలఁగలిగిన భూపాల ♦ మౌళి కాఁడె?
యెందుఁ దక్కువవాఁ డితఁ ♦ డిందువదన!
యేల నసమర్థుఁడంచు నీ ♦ వీసడింప?

---

నమరులకునైన నెదురింప ♦ నలవికాని
పలుగు రక్కసులం బలు ♦ పరులు కలన
మట్టుపెట్టఁ జాలిన జగ ♦ జ్జెట్టి కాఁడె?
యెందుఁ దక్కువవాఁ డితఁ ♦ డిందువదన
యేల నసమర్థుఁడంచు నీ ♦ వీసడింప?

---

ప్రతిఘటించి బ్రహ్మనుగూడఁ ♦ బరిభవించి
సృష్టికిం బ్రతిసృష్టి సృ ♦ ష్టింప నోపు
దివ్యలోకసన్నుత తపో ♦ ధికుఁడు కాఁడె?
యెందుఁ దక్కువవాఁ డితఁ ♦ డిందువదన!
యేల నసమర్థుఁ డంచు నీ ♦ వీసడింప?

---

తెలఁది చెప్ప నేటికి నీకు ♦ విసువుపుట్ట.
ఇతని సామర్థ్య మెట్టిదో ♦ యెఱుఁగుదీవు
ఇతని రసికత యెట్టిదో ♦ యెఱుఁగు దీవు
ఇతని సరసత్వ మెట్టిదో ♦ యెఱుఁగుదీవు.
మగువ! నీపతి సర్వస ♦ మర్థుఁ డయ్యుఁ
గాలగతిచేతఁ గోల్పోవఁ ♦ గలిగె నిన్ను.
ఇపుడు చేఁజిక్కి కీ వెన్ని ♦ యిడుము లడిన
మొగముఁ జూపక నీవెంత ♦ ముడుచుకొనిన
నిన్నుఁ గూడక రేలందు ♦ నిదురపోఁడు
నిన్నుఁ జూడక సుఖముల ♦ నెగడఁబోఁడు.
చేత వాల్పాని యిట్లంచు ♦ జేతు బాస
ఇట్టి యనురాగసాంద్రుఁ డై ♦ నట్టి విభుఁడు
పేరెలుంగున నిన్నెంత ♦ పిలుచుచున్న
దేపదేపకు మొగమింత ♦ త్రిప్పి చూపి
పరుగిడెదవేల? నిలుము! సౌ ♦ భాగ్యలక్ష్మి!

—ముత్తినేని వెంకట చెన్న కేశవులు.

బాలభటశిక్షణ మంతయు జట్టుపెద్దమీద ఆధారపడియున్నది. అతను భటుడయినను అధికారవర్గములో చేరినవాడగుటచేత ఇతరభటులకంటె ఎక్కువబాధ్యత గలవాడు. జట్టుపెద్ద తనకు అందరిమీదను అధికారము వచ్చినదికదా యని విఱ్ఱవీగిన లాభ మేమియు లేదు. స్వలాభవాదిగానుండినను ప్రయోజనము లేదు. శిక్షణము పొందవచ్చిన బాలురలో కొంతమంది నైనను అశ్రద్ధకలిగి, ఆత్మశిక్షణము లేక, అనుభవశూన్యులై యుందురు. ఉదారభావము, స్వశక్తియందు నమ్మిక, ఆరోగ్య రక్షణము, కార్యనిర్వాహణమునందు సహాయమును గల మంచిభటులుగ ఇట్టివారిని చేయవలెనన్న అధికారులు తమవిధికృత్యములను మిక్కిలి మెలకువతో నెరవేర్ప వలసియుందురు.

జట్టుపెద్ద తనజట్టులోని ప్రతిపిల్లవానియందును సోదరభావము, శ్రద్ధ కలిగియుండవలయును. వారిలో ఒక్కొకరితో వేఱువేఱుగా మాట్లాడి, వారి నడవడికలను కనిపెట్టుచు వారిని ప్రోత్సహించి మంచిమార్గమున నడుచునట్టులు చేయవలయును. ఒక్కొకప్పుడు ఒక్కపిల్లవాని నడవడిక ఆశాభంగముకలిగించిన కలిగింపవచ్చును. అంతమాత్రముననే నిరాశజెంది ప్రయత్నమును వీడవలసిన పని లేదు; పూర్వముకన్న ద్విగుణీకృతమగు ప్రయత్నము సల్పిన "తినగ దినగ వేము తీయనుండు"ను సామెత ననుసరించి ఆతడు మంచివాడై తీరును. జట్టుపెద్ద తనజట్టుపిల్లల యింటికి పోవుచుండవలయును. ఎవరయినను కవాతునకు గాని, ఇతరసాధనములకు గాని రానిరోజున ముఖ్యముగా వానియింటికి బోయి, కారణ మారయవలయును.

బాలభట శిక్షణమున పిల్లలను చెడుమార్గములనుండి తొలగించి, వారికి మంచిత్రోవలను జూపును. కొండ రనుకొనునట్లు దుస్తులను ధరించి వీధులవెంట నడుచుట మాత్రము దాని యుద్దేశము కాదు. చెప్పినదానికన్న చూచినదానినే అవలంబించుట బాలురకు సహజము. బాలభటులు తమ జట్టుపెద్దయందు పెద్దరికముంచి, అతను ప్రవర్తించినమార్గముల ననుసరింతురు. కనుక జట్టుపెద్ద సత్ప్రవర్తన కలిగి, వారికి మార్గదర్శకుడై యుండవలెను. చెప్పునది యొకటి, చేయునది వేరొకటి అయిన లాభము లేదు. కనుక వారలను యేప్రకారము తాను చేయుమనునో అదేప్రకారము తాను ప్రవర్తించినచో వారు చూచినదైనను నేర్చుకొందురు. ఒక కష్టకార్యము నిర్వహింపవలసి వచ్చినప్పుడు తన భటులకు ఆ పని చెప్పి తాను కూర్చుండినయెడల పనికానేరదు. ఆపనికి జట్టుపెద్ద తానే ముందుగ దిగిన తనజట్టులోనివా రందరు మహాసంతోషముతో నెరవేర్చెదరు. కనుకనే పూర్వకాలమున యుద్ధము చేయవలసివచ్చినప్పుడు సైన్యాధిపతులు రాజులు మున్నగువారలు తమ సేనయందు ముందుండి పోరుచుండెడివారు. ఎవనికయిన భయముండి పారిపోదలంచినను రాజును చూచి యుద్ధమునకు మగిడి వచ్చువాడు. ఏజట్టుపెద్ద సత్యవాదియై ధైర్యవంతుడై తనజట్టు కపఖ్యాతివచ్చు పని చేయ నిచ్చగింపడో అతనినే పిల్ల లందరును ప్రేమించి ఆమార్గము త్రొక్కజూతురు.

ఒకజట్టులోని పిల్లలు కలిసి పనిచేసినట్టులే ఒకపటాలములోని జట్లుకూడ కలిసిపనిచేయవలయును. జట్టుపెద్దలలో ఒకరియందొకరికి అసూయ ఎంతమాత్రము ఉండగూడదు.

— వెఱుతుఱిమిల్లి శ్రీరామారావు.

# బాలభటోపాధ్యాయ శిబిరము తిరుత్తని. (22-9-19.)

ఆంధ్రదేశమునం దీ యుద్యమమును విరివిగ వ్యాపింపజేయుటకుగాను ప్రతిపట్టణమునందును పల్లెయందును బాలభటోపాధ్యాయులుగ తయారైనవారు ఒక్కొక్కరైన నుండుట అత్యంతావశ్యకమనియు అట్టి యుపాధ్యాయులు తయారగుటకుగాను అందందు శిక్షాస్థానముల నేర్పరచి అట్టివారిని తరిబీతు చేయుట విధి యను ఉత్సాహముతో చిత్తూరుమండలమందలి చిరుతని యను పుణ్యక్షేత్రమున నొక శిక్షాస్థానమేర్పరుచుట ముఖ్యమని నా యంతరాత్మ బోధించె. చిత్తూరు మండలము ముఖ్యముగ నాంధ్రమండలమయ్యు కొందరు అరవసోదరుల స్వల్పమైన ప్రతికూలభావముచే తమిళమండలము కాజాలదు. వారికోర్కెలు సాగవు. చిత్తూరుమండలమున కేలాటి ముప్పును లేదు. ఆవాద మటుండనిండు. చిత్తూరుమండలము కడచిననాలుగైదు వత్సరములనుండి నిశ్చలతత్వముతో నాంధ్రమాత నారాధించుచునే యున్నది. "పదుగు రాడు మాట పాడియై ధరజెల్లు నొక్కడాడు మాట యెక్కదెందు" అను నార్యోక్తిలాగు నేనొక్కడనే యీయుద్యమ విషయమును మాట్లాడి పూర్తిచేయుట పాడి కాదని యెంచి నామిత్రులును బాలభటోద్యమాభిమానియును వేలంజేటివాస్తవ్యులును అగు శ్రీయుత డి. మునికన్నయ్యగారి కీవిషయము నచ్చజెప్పి మనప్రాంత్యమున శిక్షాశిబిర మేర్పాటు చేయవలయు నని హెచ్చరించితిని. చెప్పి ముగింపకమునుపే సరిసరియని యుత్సాహముతో నొప్పుకొనిరి. అంతట మాకిరువుర కేగాక మండలమం దెల్లరకును అపరిమితపరిచయులును, దేశాభిమానులును, సుప్రసిద్ధన్యాయవాదులును, వెలంజేరి వాస్తవ్యులును అగు శ్రీయుత బి. మునుస్వామినాయుడుగారి యనుమతిని కార్యము సాధించు నుద్దేశముతో వారికి సమాచార మంపితిమి. వారిని రావించి తిరుత్తనియందు వారి యాజమాన్యమున నొక పురజనసభగావించి శిక్షాశిబిరము తిరుత్తనియందే యేర్పరచుట యుక్తమని తీర్మానించితిమి.

మా ప్రయత్నములు, ఆంధ్రదేశమున బాలభటోద్యమస్థాపకులును రాష్ట్రీయకమిషనరుగారును అగు శ్రీయుతులు అయ్యంకి వేంకటరమణయ్యగారికి దెలియబరచితిమి. ౧౯౧౯ సం॥రం సెప్టెంబరు నెల ౨౨వతారీఖునుండి శిక్షాశిబిర మేర్పాటు చేయవలె ననియును తరిబీతునిచ్చుటకు తాము రాగలమనియును దయతో అంగీకారమును దెలియబరచిరి. శిక్షాస్థానము తిరుత్తనియందు స్థాపింపబడుననియు, భోజనాదివసతులు మేమే భరింతుమనియు వారి యంగీకార మందినవెంటనే ఆంధ్ర ఆంగ్ల పత్రికలయందు బ్రచురించితిమి. వచ్చువారికి అన్నపానాదివసతులు మే మిరువురము భరింపజాలమింజేసి దేశీయసోదరుల కొందరిని విరాళము లడుగ మొదలిడితిమి. మాతృదేశము నారాధించుటకిదికదా సమయమని తలచి కాబోలు శ్రీయుతులు బి. మునుస్వామినాయుడుగారు రూ. 50 లును, దావులూరు మునిరత్నం నాయుడుగారు రూ. 25 లును, బి. అక్కయ్యనాయుడుగారు రూ 10 లును, భో॥ పె. కొ. మునుస్వామినాయుడుగారు రూ. 5 లును, పాముల రామచంద్రకొండారెడ్డిగారు రూ. 5 లును, ఇచ్చెదమని వాగ్దానం బొసంగిరి.

షుమారు నూరురూప్యములు విరాళములచే లభించినను మొత్తమున నూటయేబది (150) రూప్యములు ఖర్చు తగిలినది. పై మొత్తము నెట్టులో రాబట్టగలిగితిమి.

శిక్షాశిబిర మేర్పడుకాల మాసన్నమగు కొలదని మేమును మాయత్నముల నాసన్నమగుచుంటిమి. ముని కన్నయ్యగారు విద్యార్థి యగుటచే మున్ముందుగ నాకు చేదోడుగ నుండనందున నా కష్ట మపరిమితమయ్యెను. గాని భోజనాదివసతులయందును శిక్షాశిబిరమునకు గృహాదిసౌకర్యములకును శ్రీయుతులు మునుస్వామినాయుడుగారే చేయూత నిచ్చిరి. సేవకసంఘమునకు వసతిగృహముగ శ్రీ. సుబ్రహ్మణ్యస్వామివారి దేవాలయమునకుబోవు రాజమార్గమున నుండు కనకపిళ్లవారి సత్రము నేర్పరచుటయేగాక సత్రమున కనతిదూరమున తూర్పుదిశనుండు మంచినీళ్ళగుంట గట్టున కవాతు నేర్పుట కనుగుణ్యముగ నిర్మించితిమి. వసతిగృహమునకు సమీపముగ శ్రీ స్వామివారి కోనేరును, తదితరములగు చిన్నచిన్న పర్వతరాజములును, శిబిరమునకంటి పెరిగియున్న నారికేళ చందన వట వృక్షాది యారామములతోడ నలరారుచు చూపరులకేగాక శిబిరవాసులకును నమితానందమును హాయిని గల్పించుచుండెను.

౨౧ వ తారీఖు సాయంతనమునకే చివ్వాడ వెలంజేరి సింహరాజుపురం ఆమూరు మొదలగు స్థలములనుండి కొందరు యువకులును, ఆరాత్రి రైలుబండ్లలో మచిలీపట్టణము బెజవాడలనుండి తరిబీతునందుటకు నలుగురు యువకులును, ఉపాధ్యాయులుగ సహాయకమిషనరుగారగు శ్రీ వారణాసి వెంకటసుబ్బారావుగారును, వారికి సహాయులుగా మొవ్వ నాగేశ్వరరావుగారును వచ్చిరి. శ్రీయుతులు వెంకటరమణయ్యగారు సహితము రాగలరని ఎదురుచూచుచుంటిమి గాని మా దురదృష్టమునే వారి సతీరత్నమునకు దేహము అస్వస్థతగనుండినందున వారు రాజాలకపోయిరి. ౨౨ వ తారీఖు ఉదయము మెయిలుబండ్లలో బెంగుళూరు మదనపల్లి కాళహస్తి పట్టణములనుండియు కొందరు సోదరులు శిక్షనందుటకు నరుదెంచిరి. శిక్షనందుటకు వచ్చిన సోదరులును ఉపాధ్యాయులునుగలసి మొత్తమున షుమారు ఇరువదిముగ్గురు హాజరయిరి. ఆంధ్రదేశమునుండి శిక్షనందుటకు పెక్కండ్రు సోదరులు రాగలరని యుత్సాహముతో నుంటిమిగాని ౨౬ వ తారీఖునుండి గుంటూరు పట్టణంబునను, శిక్షణ మారంభమగునని తెలియుటచే గొంతమంది అచటకు బోయిరి.

చిత్తూరుమండలమున ఇదియె మాకు ప్రథమప్రయత్నమయినందున ఇంతవరకైనను జయప్రదముగ నెరవేరి మాప్రయత్నములు సంపూర్ణసాఫల్యత జెందుగాక యని ఆంధ్రమాత నారాధించుచు శిక్షణ మారంభించితిమి.

ప్రతిదినము ఉదయము ౭ ఘంటలు మొదలు రాత్రి ౧౦ ఘంటలువరకును తరిబీతునందు వారు శిక్షకుల యాజ్ఞానువర్తులై నడువవలసియుండెను. మధ్యాహ్నమును సాయంత్రమును కొద్దిగ విరామము గలిగియుండెను. విశ్రమము కొద్దిగనుండినందున వారి వారిబంధుగులకు జాబులు వ్రాసికొనుటకు గూడ నవకాశము చాల కుండెను. శిక్షాశిబిరమున కల్యాణకూటమునందలి గోడలకు కాలనిర్ణయపత్రికయు హిందీయక్షరసూచికయు తంత్రిగుర్తులు బంధనములు వీనిని దెలుపు పటములు వ్రేలాడగట్టబడియుండెను. భటధర్మములు, జండావధానము, ఈలగుర్తులు, బంధనములు,

నిప్పులార్పు కవాతు, ప్రథమచికిత్సాదివిషయము లనేకములును, వచ్చిన సోదరులకు శిక్షకులు క్రమముగ బోధించిరి. శిక్షణము ప్రారంభించిన రెండవనాడు తిరుత్తనికి ఉత్తర దిగ్భాగమున సుమారు పదునైదుమైళ్ళ దూరమున నుండు పురాతనక్షేత్రమగు శ్రీ భైరవేశ్వరాలయమును దర్శించినపుడును, క్షేత్రవాసియగు తిరుత్తని సుబ్రహ్మణ్యస్వామి వారి కోవెలకు వెళ్ళి అర్చనలుగావించినపుడును గలిగిన యానంద మేనువివర్ణింతును! వేయేల? శిక్షణకాలము మిగుల సంతోషదాయకముగ నుండెను.

పర్వతశిఖరములమీదుగ నాటలాడుటకు వెళ్ళినపుడుగూడ సోదరులందరును కుతూహలాయత్తచిత్తులై యుండిరి. ఎనిమిదవ రోజున శ్రీయుతులు బి. మునుస్వామి నాయుడు, బి. యె., బి. యల్., వారి యాజమాన్యము క్రింద నొక పురజనసభయు [illegible] అందు బాలభటోపాధ్యాయులుగ [illegible]యార్హైన వ[illegible] వారివారి శక్తిసామర్థ్య[illegible]ములను ప్రదర్శించి ప్రేక్షకుల నానందింపజే[illegible]సిరి. ఆదినము తిరుత్తనియందు దొకపండుగ దిన[illegible] నెంచబడెను. తొమ్మిదవరోజున వారివారి యర్హత ప్రకారము యోగ్యతా పత్రము లిచ్చుటయందును, ఛాయాపటము దీయుటయందును, దీక్షాస్వీకరణము మరియొకరవారి దలచుకొనుట తోడను, జయజయధ్వానములతోడను, వందేమాతరాది గీతాదులతోడను, పరస్పరాభివందనములతోడను శిక్షాశిబిరకార్యము పరిసమాప్తి కావింపబడెను.

## వందనములు.

మా వినతి నంగీకరించి, మా శిక్షాశిబిరమున కరుదెంచి, కష్టములకోర్చి, శిక్షనొసంగిన శ్రీయుత వారణాసి వెంకటసుబ్బారావుగారికిని, మొన్వ నాగేశ్వరరావుగారికిని, ద్రవ్యసహాయ మొనర్చిన మహాశయులకును, ద్రవ్యసహాయము శరీర సాహాయము గావించి అన్నివిధముల తోడ్పడిన వారిలో ముఖ్యముగ పాటుపడిన శ్రీయుత దావుభూరు మునికన్నయ్య గారికిని మా మనఃపూర్వకమగు కృతజ్ఞతాభివందనము లర్పించుచు ఇమ్మహనీయులకు భగవంతు డాయురారోగ్యైశ్వర్యంబు లొసంగుగాక యని ప్రార్థించుచున్నాను.

బూదూరు రామానుజులురెడ్డి...

కార్యనిర్వాహకుడు.

II

ప్రయాణము.

౨౧-౯-౧౯ తేదీ ప్రాతఃకాల మయిదున్నరగంటలకు నేనున్నూ, ఆంధ్రరాష్ట్రీయ సహాయబాలభటసంఘపు కమీషనరుగారగు శ్రీ వారణాశి వేంకటసుబ్బారావుగారును, మచిలీపట్టణమందలి ఆంధ్రజాతీయకళాశాల విద్యార్థులున్నూ, మదరాసుధూమశకటం బెక్కి, మధ్యాహ్నము రెండుంబావుగంటల కాల మగుసరికి గూడూరు జేరితిమి. అంత రెండున్నరకు వేరొక బండినెక్కి, యయిదున్నరగంటలకు రేణిగుంటస్టేషను జేరి, వెంటనే తిరుత్తణి గ్రామమునకు వెళ్ళుటకు తయారుగానున్న బండి నెక్కి, రాత్రి యెనిమిదిన్నర గంటల కాల మగుసరికి తిరుత్తణి గ్రామము చేరితిమి.

అంతట మేము ధూమశకటము నుండి దిగుసరికి ఆ గ్రామమందు శిక్షణమును పొందవలయునని కుతూహలాయత్తచిత్తులై వచ్చిన వారును, దేశభక్తులును సత్యవాక్యపరిపాలకు

లును నాంధ్రమాతృసేవా వ్రత దీక్షితులును, మరియు శిక్షార్థులకు నుచితాహారంబులను వలయు వసతులను నొసంగినవారును అగు శ్రీ డి. మునికన్నయ్యగారును, ఒూదూరి రామానుజులురెడ్డిగారును గలిసివచ్చి, మమ్మాదరించి, మాచే నొసంగబడిన స్వాకరంబులను స్వీకరించి, బాలభటోద్యమంబునకును, నాంధ్రమాతకును, జై, జై, యని తమతమ యప్రతిహత ప్రభావములను వెల్లడించుచు, దేశభక్తిని తేటతెల్లంబుగ నందఱకును దెలుపుచు మార్గంబు ననుసరించి గృహంబున కరుదెంచుచుండ, మాజయజయధ్వనులు తవ శ్రవణంబుల నలంకరింప సంతోషపడి తిరిగి జై, జై, ధ్వనుల ప్రతిశబ్దంబులతోడ నేగుచున్నదోయనునట్లు బుస్సు, బుస్సు మనుచు నాధూమశకటంబు తనమార్గముం బట్టి పోయెను. అంత మేము వసతిగృహంబున కరుదెంచి, వర్ణాశ్రమ ధర్మానుసారంబుగ భోజనమాచరించి పరుండునంతకి రాత్రి పదిగంటల సమయ మాయెను.

కార్యక్రమము:—

ప్రథమదినము (౨౨-౯-౧౯)న ప్రాతఃకాలమున నిదురలేచి కాలకృత్యంబుల దీర్చి వసతిగృహంబునకు ౨ ఫర్లాంగుల దూరమున నున్న చెరువు కట్టమీద కవాతుచేయుటకై సాధనస్థాన మేర్పఱచితిమి. అందు వేపలు చింతలు మున్నగు వృక్షములు మెండుగనుండి కన్నులపండువుగ నుండెను. ఇచ్చట భటోపాధ్యాయశిక్షణమును పొందుటకై బందరు, మదనపల్లి, చివ్వాడ, ఆరూరు, కాళహస్తి మున్నగు గ్రామములనుండి విచ్చేసిరి.

అంత తొమ్మిదిగంటలకు వందేమాతర సంకీర్తనముతో శిక్షణము ప్రారంభింపబడెను. ప్రథమమున వారణాశి వెంకటసుబ్బారావుగారి యుద్యమమునుగూర్చియు, దాని యావశ్యకమునుగూర్చియు ముచ్చటించినపిదప శిక్షణక్రమము ప్రారంభింపబడెను. ౯-30 మొదలు ౧౦-30 వరకు బంధనవందనంబులును జెప్పబడెను. అంత మధ్యాహ్నము ౧-30 మొదలు ౨-30 గంటలవరకు జాతీయపతాకము, భటపతకము, భటుల గుర్తులున్నూ 3-30 మొదలు ౬-30 వరకు గుర్తులు కనుగొనెడి యాట ననుభవమూలమున దెలియజేయుటయునది. జాతీయగీతములను, వందేమాతరకీర్తనములను సంకీర్తనము గావించడమయినది. అంత రాత్రి ౮-౧౫ గంటలకు పురల సమావేశము గావించి, ౯ గంటలవరకు బాలభటోద్యమమునుగూర్చి పైనుదహరించిన శ్రీ సుబ్బారావుగా రుపన్యసించిరి. అటుపిమ్మట శుభప్రదమైన మంగళధ్వనులతో ముగించి నిదురించడమయినది.

ద్వితీయదినమున యథాప్రకారముగా నుదయమున నే లేచి కాలోచిత కృత్యంబులనెల్ల దీర్చి, మేలుకొలుపులుపాడి, ఒక్క అర్ధగంట కాలము భజనజేసినపిమ్మట కవాతున కరిగి, నలుబదియయిదు నిమిషముల కాలము సాధనము జేయడమయినది. తదుపరి అల్పాహారములను స్వీకరించి, తిరిగి ఈలవేయగనే యందరును విచ్చేసి, కార్యానుసారంబుగ పనులనెరవేర్చుకొనిరి. పిమ్మట మధ్యాహ్నభోజనానంతర మించుకసేపు విశ్రమించి, తిరిగి ఈల వినబడగనే అందరును గూడిరి. అప్పుడు వారిని ప్రథమతరగతియందు పరీక్షించి, దీక్షాస్వీకరణముకొరకై యాయూరి కొండమీదనున్న సుబ్రహ్మణ్యేశ్వర దేవాలయము వెనుకకు గొంపోయితిమి. దీక్షాస్వీకరణమైననది. శిక్షణమునకు వచ్చినవారిలో కొందరు బాలభటనియమములనుగూర్చి ముచ్చటించిరి.

పిమ్మట జాతీయగీతములను, వందేమాతర కీర్తనములను సంతోషముతో పాడితిమి.

ఈ తిరుత్తణికొండ పూర్వము బ్రహ్మనిష్ఠాగరిష్ఠులైన సజ్జనులచే పవిత్రముగావింపబడినదనెడి వార్త శ్రవణంబుల బడుట నించుక పరీక్షింప కుతూహలాయత్తచిత్తులమై యారోహణము గావించి, యాశిఖాగ్రమునుండి క్రిందివైపునకు చూడ నందు మిట్టపల్లములుగనుండి మెట్లవలె గన్పట్టు నల్లరాతిబాడలున్నా, అట్టి బండ లెండలకు మాడకుండ ఛత్రంబులమర్పబడినవో యనునట్లు విస్తీర్ణ శాఖావృక్షములును, నట్టివృక్షములకు పిల్లలవలెనున్న తంగేడు, నేలవేము, మున్నగు మొక్కలున్నా, అట్టి మొక్కలపై నింద్రధనస్సునుంబోలె పలురంగులతోడ మెలంగుచుండిన రెక్కలపురుగులున్నా, అట్టిపురుగుల కెంతయుదీసిపోక చక్కని గానంబుల వెలిబుచ్చి చూపరులయుల్లంబులు రంజిల్లజేయుచు నచ్చటివిశాల వృక్షంబులపై నిగురులాడు చిన్నచిన్న పక్షులను జూచి యా బ్రహ్మసృష్టిని జ్ఞప్తికి తెచ్చుకొనగా మా డెందంబుల కొకవిధమైన పశ్చాత్తాపము పుట్టసాగెను. అంత దిగువభాగముననున్న లతాగృహంబులం జూడ నాటి పవలంతయు పనివాండ్ర కలసట కలిగించిన భానుండు తనకిరణంబుల వెంటనిడుకొని నిజస్థానమున కరుదెంచుటచే, తమంబు ప్రబలమై రెండవపాతాళంబుగ నొప్పె.

అంత నా దేవాలయము వీక్షింప నాలుగు ప్రాకారంబులు కలిగి ఏకశిఖరంబుచే నొప్పుచుండి, అంధకారబంధురంబైన యాచీకటిలోనున్న మమ్ములను జూచి కరుణార్ద్రహృదయుడైన యా చంద్రుడు తన పండువెన్నెలను బయలుపుచ్చుటకు వీలులేదనట్లుగ నూహించి దాపున ప్రజ్వలదీపంబులతోడ తేజరిల్లుచున్న శ్రీ స్వామివారి యాలయములోనికి జొచ్చి అభిషేకాదిమంగళంబుల గావించి, స్వస్థానంబైన వసతిగృహంబున కరుదెంచుసరికి రాత్రి యెనిమిదిగంట లాయెను. అంత ప్రీతిపూర్వకముగ నొసంగబడిన భోజనంబుచే తృప్తి గాంచి, విశ్రమస్థానముల కేతెంచితిమి.

ప్రాతఃకాలంబున నిత్యకృత్యంబుల నెప్పటియట్లు పూర్తిచేసికొని, ౧౦ గంటలవరకు కవాతు, అక్షరావధానము, ప్రథమ చికిత్స, అగ్నినుండియు జలమునుండియు మానవులను రక్షించుటయు బోధింపబడినవి. ప్రతిదినము సాయంకాలము పరిశీలనాశక్తి, యుక్తి, స్వరక్షణ, జాడలు తీయుట మొదలగు గుణముల వృద్ధిపొందించెడి యాట లాడబడుచుండెను. రాత్రి భోజనానంతరమున నక్షత్రమండలాది విషయములనుగూర్చియు, పాఠములు జరుగుచుండి మంగళగీతంబులతో నాయాదినంబుల పనుల నన్నింటిని నెఱవేర్చుకొంటిమి. ఐదవదినంబున నీ గ్రామమునకు యెనిమిదిమైళ్ళదూరముననున్న నగరిగ్రామమునకు ధూమశకటసాహాయ్యముచే వెడలి, యచ్చటనుండి పాదపుష్టిచే నాలుగు మైళ్ళ దూరముననున్న దేవాలయమును సందర్శించి దానికి కుడివైపుననున్న బుగ్గదరికేగి చూడ నాలుగు చోట్ల పెద్దపెద్ద జలబిందువులు పూర్ణప్రవాహంబులతోడ వెలిపుచ్చుచుండ చిన్ననదియై సర్వకాలసర్వావస్థలయందు నీటిచే ప్రవహించుచున్న యొక వాగును సందర్శించి, తిరిగి మా నిజస్థానంబులకు వచ్చి నరితిని వెడలునప్పటికి రాత్రి ౮-30 గంటలకాల మాయెను.

అంత నేడవదినమున నాయూరియందున్న నాటకశాలలో షుమారు నూరుగురు సభ్యుల ముంగిట, న్యాయవాదులును దేశాభిమాను

# సప్తమ ఆంధ్ర గ్రంథాలయ సభ

౧౯౨౦ సం॥రం మే నెల ౧౪ :—ఆంధ్ర గ్రంథాలయ సభ నేడుదయము మహానంది క్షేత్రమున సమావేశమైనది. గౌరవనీయులగు వెంకటప్పయ్య పంతులు, అయ్యదేవర వెంకటేశ్వరరావు, ఉన్నవ లక్ష్మీనారాయణ, రంగనాథ మొదలియారు, పాస్యం హనుమంతరావు, దేవిడి జమీందారు, పట్టూరి సూర్యనారాయణరావు, పురాణం నాగభూషణం, గద్దె రంగయ్యనాయుడు, గొంట్లా శ్రీరాములు శ్రేష్ఠి, సి. వి. రంగం శ్రేష్ఠి, వి. పిచ్చయ్య, డాక్టరు పట్టాభి సీతారామయ్య, ముట్నూరి కృష్ణారావు, కాతా శ్రీరామశాస్త్రి, సెనగపల్లిరామస్వామిగుప్త, మద్దూరి సూర్యనారాయణరావు, పరాంకుశము రామమూర్తిగార్లు మున్నగు వారనేకులు సభ నలంకరించిరి.

కాతా శ్రీరామశాస్త్రిగారి వందేమాతరస్తవముతో సభాకార్యక్రమము ప్రారంభమైనది. ఆహ్వాన సంఘాధ్యక్షులగు శరభారెడ్డిగారు కొన్ని అనివార్యములవలన సభకు రాజాలమిచే వారిస్థానమున తురగా పూర్ణచంద్రరావుగారు ఆహ్వానసంఘాధ్యక్షులుగా నుండి రెడ్డిగారి స్వాగతోపన్యాసమును చదివిరి.

ఆహ్వానసంఘాధ్యక్షోపన్యాసము.

ఆహ్వానసంఘాధ్యక్షు లగు

తురగా పూర్ణచంద్రరావు పంతులుగారి

యుపన్యాసము.

శ్రీకరంబగు విజయవాటికయందు దుర్గామహాదేవి కృపాకటాక్షవీక్షణలచే ప్రాదుర్భవించి, శైశవమందే అభ్యస్తవిద్యయై, పలుపట్టణముల మన్నన లంది, గడచినవత్సరమున రాజధానీ నగరమున రాజప్రతిష్ఠసన్మానము కూడ పొందిన, యీ మహానందీ క్షేత్రాధినాథుడగు నందీశ్వరుని ఆశీర్వాదము నొందుటకో యన నీ పుణ్యస్థలమున సమావేశమగుచున్న ఏడవ ఆంధ్రదేశ గ్రంథాలయ సభకై వేంచేసిన ప్రతినిధు లందరికి స్వాగత మొసగుటకు నా కెంతయు సంతసమగుచున్నది. ఇచ్చట చెప్పనవసరములేని కొన్ని యిబ్బందులచే ప్రతినిధుల సౌకర్యములను మేమెంతమాత్రము తృప్తికరముగా నొనగూర్చలేక పోయినందులకు మిక్కిలి ఖిన్నులమగుచున్నము. ఆహ్వాన సంఘపక్షమున, మాలోపముల నన్నిటిని మన్నించి మాహృదయపూర్వక స్వాగతమే మీరు ప్రీతిపూర్వకముగా నంగీకరించి మమ్ముధన్యులజేయ వేడుచున్నాను.

శిలాదుడను బ్రాహ్మణుడు మహాదేవునికై యీ మహారణ్యమున ఘోరతప మొనరించెననియు, ఆకాలమున శిలలనే ఆతపస్వి ఆహారముగా గొనియుండుటచేత అతనికి శిలాదుడనను పేరు సార్థకమాయెననియు, పరమేశ్వరుడు అతని కీచోట ప్రత్యక్షమగుటచే అప్పటినుండియు ఆప్రదేశము మహాక్షేత్రముగా ప్రసిద్ధినొందెననియు, కొంతకాలము [illegible] ఇచ్చట మహాదేవు నారాధించుచుండి శిష్యుడు మహానందుడను పేరుతో ప్రమథగణమున చేరి యీశ్వరసాయుజ్యమును పొందెననియు, స్థలపురాణము చెప్పుచున్నది. ఇచ్చటి ప్రకృతి సౌందర్యము, సారవంతమగుభూమి, [illegible] శోభితంబగు వృక్షరాజములు, అన్నిటి [illegible] శుద్ధస్ఫటికమును మరపించు స్వచ్ఛమగు నుదకమును, యీక్షేత్రవ [illegible] భవశోభనమై యా

లును నైన బి. మునుస్వామినాయుడుగారి యాధిపత్యముక్రింద నొక సభ జరిగెను. ఆ సభ వందేమాతరం సంకీర్తనలతో మొదలు పెట్టడమైనది. మరియు నాసభయందు ఆంధ్ర రాష్ట్రీయ సహాయ బాలభటసంఘపు కమీషనరుగారును ప్రధానశిక్షకులును నైన శ్రీ వెంకటసుబ్బారావుగారు ఈయుద్యమప్రాశస్త్య మునుగూర్చి యెల్లరహృదయంబులకు తెల్లంబగునటుల ముచ్చటించిరి. ఈ యుద్యమ మంతయు ప్రదర్శనమూలకముగా సభ్యులకు శిక్షణమునుపొందినవారిచే చూపించి, వారల నానందపరిచిరి.

ఎనిమిదవదినమున శిక్షణముపొందినవారున్నూ, మేమున్నూ, ఛాయాపటమును తీయించుకొంటిమి. పిమ్మట శిక్షణపొందినవారికి యోగ్యతాపత్రముల వేడుకతోనిచ్చి, శిబిరము విడిచి, విజయవాడకు రావలయునని పయనమై రైలుస్టేషనుకు వచ్చుసరికి సాయంకాలము మూడున్నర గంటల కాలమాయెను. నాటిదినమున నా ధూమశకటమును, నాలస్యముగ వచ్చెను. మమ్ములను తన యంకపీఠముల నధిష్ఠింప జేసికొని కేకలువేయుచు నరుదెంచుచుండ మాతో వచ్చిన భటసోదరులు ధూమశకటస్థానమంతయు మంగళధ్వనులచే ప్రతిధ్వనించునట్లు చేసిరి. వారు తమస్థానంబుల కరుదెంచుచుండ మేమును నట్టి సోదరులతోడ నెనిమిదిదినంబులు కలిసి తిరుగుచు, నాడుచు, పాడుచు గడపి నేటిదినంబున వారలను విడనాడవలసివచ్చెగదాయని చింతించుచు, ప్రేమకుఅంతములేదని తలంచి వారల భగవంతుడు సకలైశ్వర్యాదికీర్తుల నిచ్చి కాపాడి రక్షించుగాక యని కోరుచు నుండోరులయెడ సెలవుగైకొని, మేము మానిజస్థానమైన విజయవాడ పురమునకు మరుసటిదినము (30-౯-౧౯) తెల్లవారుజామున 3 గంటలకు జేరితిమి.

మొవ్వ నాగేశ్వరరావు.

---

## తత్త్వము.

భూపాలరాగము—రూపకతాళము.

1. ఎంత దూరము తిరిగిజూచిన । కెందులేదురా జీవా
చింత లెల్ల వీడ నీవై । చెలగుచుందురా బ్రహ్మం॥
2. బహుళశాస్త్ర పరిచితి నే । బయలుపడగరాదు; ఘోర
గహనపాళి గుహలనున్న । గాని తెలియరాదుభువి॥
3. జ్ఞానమన్న బుద్ధియందు । గల్గుధర్మ మంతె కాని
స్వానుభవము మీదగాని । స్థిర [illegible] జను॥
4. సూర్య శీతకరుల బట్టి । మూటకట్టి శక్తి మదరగొట్టి
శౌర్యమునను శ్వాసకోశ । [illegible] నాపి చూడుమింక॥
5. కొట్టకరుదే ప్రోగు వీణా । కోమలస్వనంబులోన
గట్టిగ నది ప్రణవముచే । కట్టుబడుచు నందె కల॥
6. ఏడుమెట్ల నిచ్చెనపై । నెక్కి తుర్య మందుటకై
మూడునదులు కలియుచోట । మునిగి నిర్మలుండవగు॥
7. అపరేని తీగె కొస । నలరు పెద్ద పద్మమందు
నేతితి నిలువ బ్రహ్మం । బీద మోసపోకు మాయ
8. నీల మిట్లు శూన్య మైన । నింగి గోచరించు నట్లె
లీల గ్గుణమున సగుణ । లీల లెల్ల దోచు గాని॥
9. ఆశ లుడుగ జేసి, మోహ । పాశములను ద్రెంచి, పంచ
కోశములను మించి, చిదా । కాశమున చరింపు మింక
॥ ఎంత॥

అక్కిరాజు రాఘవరావు.

త్రికుల నందరను, ఆనందాబ్ధి నోలలాడించు చుండున నెడి విషయము మీరిచ్చటకు వచ్చి నప్పటినుండి స్వయముగా తిలకించియే యుందురుగదా!

మామండలమున గ్రంథాలయోద్యమము శైశవావస్థయం దుండియున్నది. అయిదు సంవత్సరములక్రింద కర్నూలు నగరమున మండలరాజకీయసభ జరుగుచుండ, ఆసభకు ఆంధ్రదేశ గ్రంథాలయపక్షమున, శ్రీయుత అయ్యంకి వెంకటరమణయ్య పంతులుగారును, గోపరాజు బ్రహ్మానందంగారును దయచేసి, గ్రంథాలయోద్యమము నీమండలమున వ్యాప్తినొందించుటనుగూర్చినతీర్మానమొకటి సభయెదుటకు తెప్పించుటకు ప్రయత్నించిరి. ఆంధ్రోద్యమ మనుపేరు విన్నతోడనే గుండెలవియుచున్న ఆసభ్యులలో కొందరు "ఆంధ్రోద్యమము కామరూపిణి. వేలువేలు వన్నె చిన్నెలతో ఈ యుద్యమము ఎన్నియో ఆకారముల జనులను భ్రమింపజేయుచుండును. ఆంధ్రగ్రంథాలయోద్యమము ఆంధ్రోద్యమముయొక్క అంశయే గాన ఆంధ్రోద్యమమునకు మనమెట్లుచోటునీయగూడదో ఆంధ్రగ్రంథాలయోద్యమావలంబకులకు గూడ మనమెట్లే ప్రోత్సాహము నొసంగరాదు". అని ఎలుగెత్తి సభలో ఘోషించిరి. అట్టి ఘోషలన్నియు రానురాను తగ్గి, ఈ మండలమున ఆంధ్రదేశ గ్రంథాలయసభయే గాక, ఆంధ్రమహాసభకూడ ఏకకాలముననే ఈ మహాక్షేత్రమున సమావేశమగుట ఆంధ్రుడను పేరు పొందిన ఎవనికి సంతోషజనకమును, ప్రోత్సాహకరమును కాకుండును?

మానయుద్యమమును మొట్టమొదట ప్రజలు అనాదరభావముతో చూచుచుండిరి. ఆదశ గడచి కేవలము విరు[illegible]వముతో చూచుకాలముకూడ గడపితిమి. ఇప్పుడు మనయుద్యమము నెట్లయిన పరులు తమపనుల కుపకరించునట్లు స్వాధీనపరుచుకొనవలయు ననెడి దశ కిప్పుడు వచ్చితిమి. ఇట్టి తరి మనము జాగరూకతతో ఏసూత్రముల ననుసరించి మన మీ యుద్యమము నడపవలయునో నిర్ణయించుకొనుట మనకు ముఖ్యమగు విధి.

దొరతనమువారు ఈ సంవత్సరపు బడ్జెట్టులో ఆంధ్రనాయకులగు శ్రీయుత గా॥ కొండా వేంకటప్పయ్య పంతులుగారి కోరికమీద [illegible] రు 20,000 లను గ్రంథాలయోద్యమ ప్రచారణకై యిచ్చియుండిరని మీకు తెలిసిన విషయమే. ఈ సొమ్మును పంచిపెట్టువిధానమునుగూర్చి మనము దొరతనమువారికి సలహా నియ్యవలసి యున్నది.

గ్రంథాలయోద్యమ ప్రచారణ కొరకై మన సభ యొకటియే చేయు కృషిమాత్రము చాలదు. ఈసభ ప్రారంభమైనది మొదలు ఈ సభకు ఆంధ్రదేశగ్రంథాలయసంఘము స్థాయి సంఘముగా నేర్పడి అందుకు సంబంధించిన విధులను నిర్వర్తించుచున్నది. బెజవాడ రామమోహన ధర్మపుస్తక భాండాగారము ఆంధ్రదేశ గ్రంథాలయసంఘ కేంద్రగ్రంథాలయముగా విశాఖపట్టణమున నిర్ధారణము చేయబడినది. జిల్లా కేంద్రగ్రంథాలయములు ఏర్పడి ఎవరిజిల్లాలో వారు ఉద్యమప్రచారము చేయవలసియున్నది. ఈసభ యిక్కడకూడుటకు ఫలితముగ ఈ క్షేత్రాధినాధుని వరప్రసాదముచే మా మండలమున గూడ గ్రంథాలయోద్యమము దట్టముగా వ్యాపించుటకు నేను కోరుచున్నాను.

ఈ మండు వేసవిలో మాయాతిథ్యము నంగీకరించి, పలుకష్టముల కోర్చి, ఇచట కేతెంచిన మీకందరకు తిరిగి స్వాగతమిచ్చుచు

మీసభకు అగ్రాసనాధిపతిని నిర్ణయించు కొనుటకు మిమ్ముల కోరుచు నింతటితో విరమించు చున్నాను.

* * * *

స్వాగతోపన్యాస మైన యనంతరము గౌరవనీయులగు కొండ వెంకటప్పయ్యపంతులు గారు, ఆంధ్రులు తమ వ్యక్తిత్వమును గ్రహించుటకుగాను చిలుకూరి వీరభద్రరావుగారు చేసిన సేవ నుగ్గడించుచు, వారిని సభాధ్యక్షత వహింపకోరిరి. కాశీనాథుని నాగేశ్వరరావుపంతులుగారు తీర్మానమును బలపరిచిరి. గద్దె రంగయ్య నాయుడుగారు తీర్మానము నామోదించిరి.

సభవారు కరతాళధ్వనులు చేయుచుండ చిలుకూరి వీరభద్రరావు పంతులుగారు సభాధ్యక్షతవహించి, తమ అధ్యక్షకోపన్యాసమును ఇట్లు చదివిరి.

## అధ్యక్షకోపన్యాసము.

అధ్యక్షులగు చిలుకూరి వీరభద్రరావు
పంతులుగారి యుపన్యాసము.

### ఆంధ్రవ్యక్తిత్వము.

ఆంధ్రదేశమునం దనంతముఖముల ప్రకాశించుచున్న యాంధ్ర వ్యక్తిప్రబోధ కాంతులజ్ఞానతిమిరంబును పాఱద్రోలుచు నాంధ్రులలో నవీనోత్సాహమును, నవీన సంకల్పములను, నవీన ప్రయత్నములను వికసింపజేయుచున్నవనుమాట యాంధ్రేతరులయిన భారతీయులు సహితము విశ్వసింపుచున్నారు.

మన భరతవర్షము వివిధములైన భిన్న వ్యక్తులకు నిలయమై యున్నదనుటను మఱవరాదు. అట్టి వ్యక్తులలో నొక్కటియగు నాంధ్రవ్యక్తిత్వము నిన్న నేడు జనించినది కాదు. ఇప్పటికి రెండువేల యేనూరు సంవత్సరములకు ముందే యుదయించి, తదితర భారతీయ వ్యక్తిత్వములకంటె గుణశీలముల యందును సంకల్పములయందును భిన్నమయినదయి, భరతఖండమునందు సంరక్షితమయి, యొప్పుచున్నది. ఇట్టి వివిధవ్యక్తుల వికాసంబును, వికాసవంతంబులైన నానావ్యక్తుల సమ్మేళనంబులును, భారత జాతీయ తత్త్వార్థముగ గ్రహింపఁగల ధీవిశాలు రాంధ్రవ్యక్తిసంరక్షణ పోషణపాలనములు ధర్మమార్గమతిక్రమించుట కాదనియు, భరతవర్షాభ్యుదయసాధనములనియు గ్రహింపకపోరు. ఆంధ్రదేశవ్యక్తిప్రబోధప్రదములయిన సకలోద్యమములు నాంధ్రోద్యమగర్భస్థములయి యాంధ్రమహాజనసభయందు కేంద్రీకృతములై యున్నవి.

### ఆంధ్రగ్రంథాలయోద్యమము.

అట్టి యుద్యమములలో ప్రప్రథమమున గణింపఁ దగినది యాంధ్రగ్రంథాలయోద్యమము. ఇది యన్నిటికిఁ బునాదివంటిది. దీనిం గూర్చి యాఱవ యాంధ్రదేశగ్రంథాలయ సభ కధ్యక్షులుగా నుండినవారును, ఆంధ్రత్వసిద్ధిని గాంచినవారు నయిన బ్రహ్మశ్రీ సూరి వేంకటనరసింహ శాస్త్రిగారు

"శ్రీ లింపొందెను విజయవాటికయందు కృష్ణవేణి దూదిపాల్గుడుప, రాజరాజనరేంద్రపురమున గౌతమి చనుజేప, నెల్లూరు పురమున పెన్న అంగరక్షలు పెట్టి అభ్యంగన మొనర్చి యందగింప, చారువ విశాఖపట్టణముల ప్రథమాన్నప్రాశన మొనర్చి; ఇంచుక మెతుకు గతుక నేర్చి శిశుత్వము గడపి, యావనప్రాదుర్భావమున సర్వకళా పరిపూర్ణయయి, సమానులలో నుత్తమస్థానము నలంకరించుటకో.యన నాంధ్రగ్రంథాలయోద్యమము విశ్వవిద్యాలయ స్థా[illegible]నును, రాజధానియు నైన చెన్నపురి చేరె" న[illegible]వాకుచ్చియున్నారు.

సర్వకళా పరిపూర్ణమై యౌవనప్రాదుర్భావమున నున్న యీ యాంధ్రగ్రంథాలయోద్యమ మిపుడు కల్యాణసిద్ధిని గోరి, ప్రమథగణాధిపతియయిన మహానందీశ్వరుని వరప్రసాదమును బడయుటకయి యీపుష్కరపర్వకాలమున నీపుణ్యక్షేత్రమునకు విచ్చేసి, మీ మహదాశీర్వచనమునకై వీక్షించు చున్నది. మీర లీ దివ్యక్షేత్రమును సందర్శించుటచేత నేడు మీ హృదయములు పవిత్రములగుచున్నవి. మీ పవిత్ర హృదయములతో నొక్కమాఱుదీవింపుడు. ఆంధ్రగ్రంథాలయోద్యమము మీ మహదాశీర్వచన బలముతో మహానందీశ్వరుని వరప్రసాదమును బడసి, కల్యాణసిద్ధినిగాంచి, తనకల్యాణ విజయగీతము నాంధ్ర దేశమున నింటింట విన్పింపుచు, ప్రత్యాంధ్రుని జీవితమును పవిత్రవంత మైనదిగను పురుషార్థసాధకమైనదిగను జేసి, యాంధ్రులకు భరతఖండమున నుత్తమస్థానము నొసంగి, ప్రపంచమున వారి యశస్సు దిగంతముల వఱకు వ్యాప్తినొందింపగలదు.

అర్ధశతాబ్దికిఁ బూర్వము మన యాంధ్రదేశమున గ్రంథసంపాదన మెంతకష్టముగ నుండెనో యీ క్రింది కథవలన మీకు విశదము కాఁగలదు. ఈనవీనలోకమున మనదేశమునందలి సకలోద్యమములకు మూలపురుషుం డనఁదగి కీర్తిశేషులయిన సంస్కర్తలు వీరేశలింగము పంతులుగారు తమ స్వీయచరిత్రమునందీరీతిని వ్రాసి యున్నారు.

"ఆంధ్రకావ్యములలో నెల్లను వసుచరిత్రము త్తమమైనదని పలువురు చెప్పుచువచ్చిరి. అందుచేత దాని నేలాగుననైనను జదువవలెనని నామన స్సువ్విళ్ళూరఁ జొచ్చెను. మా యింటఁగల తాటాకుల పుస్తకములు నెల్లను విప్పిచూచితిని గాని వసుచరిత్ర మందు గానరాలేదు. అప్పుడేమి చేయుటకును తోఁచనివాఁడనయి, నాతల్లినడుగుదునా, మానుదునా యన్న సందేహముచే డోలాందోళన మానసుఁడనై కొన్ని దినములు నాలోనేను తలపోసి, తుదకు సాహసముచేసి యొకనాఁడు మెల్లగా నామెను డాయఁబోయి వసుచరిత్రమును కొనిపెట్టుమని దీనముగా వేఁడితిని. అది నా పాఠపుస్తకము కాదని యెఱిఁగినదయి యామె నాకోరికను చెల్లింపక నిరాకరించెను. ఇట్లాశాభంగము నొందినవాఁడనైనను నిరాశఁ జెంది యూరకుండక యేలాగుననైనను వసుచరిత్రమును గొనిచదువ వలయునని నిశ్చయించుకొంటిని. ఎట్లు కొనఁగలుగుదును? అప్పుడు పుస్తకము వెల నాలుగు రూపాయల యెనిమిదణాలు; నాచేత నెనిమిదణాలకంటె నెక్కువగా లేవు; నాతల్లినడిగిన నేమియు నిచ్చుజాడ కనఁబడలేదు; న్యాయమార్గమున నంత విత్తము నార్జించుటకును నాకవ్వ డాధారము కనఁబడలేదు. అందుచేత నాయొద్దనున్న యెనిమిదణాలును తోడనే పుస్తకవిక్రేతచేతిలోఁ బెట్టి, తరువాత నెలకెనిమిదేసి యణాల చొప్పున ప్రతిమాసము నిచ్చుచుండు పద్ధతిమీఁద పుస్తకమునుకొని చదువవలెనని, నాకప్పుడొక దురాలోచన తోఁచినది. నెలనెలకు నెనిమిదేసి యణాల చొప్పున నిచ్చుచుండుటకు సహితము నాకప్పుడు శక్తిలేదు. కాఁబట్టి ప్రతిదినము వేళకు భోజనముచేసి పాఠశాలకుఁ బోవుచున్నట్లు నటించుచు నెక్కడనో కూరుచుండి సాయంకాల మింటికి వచ్చుచుండుటకును, పాఠశాల జీతము నిమిత్తమిచ్చెడి యెనిమిదణాలును పుస్తకము నిమిత్తము వ్యయ పెట్టుచుండుటకును నిశ్చయించితిని ... పుస్తకపఠనాభిలాష నన్నవివేకిని జేయఁగా నేను వెంటనే పుస్తక

విక్రేతయగు పందిరి మహాదేవుఁడను వయిశ్యుని కడకుఁబోయి నావాంఛను దెలిపితిని. నా యతిలాలసత్వమును జూచి కనికరించి పుస్తకము వెల తీరువఱకును తన పుస్తక విక్రయశాలలోనే నేను కూరుచుండి దానిని చదువుకొనుచుండునట్లు సమయ మేర్పఱచి, ఆ యాపణికుఁడు నాప్రార్థన మంగీకరించెను. అవఱకు నాయొద్దనున్న యెనిమిదణాలును, నాకప్పుడు నెల జీతముకొఱకిచ్చిన యెనిమిదణాలును జేర్చి యొక రూపాయ పుస్తక విక్రేతకిచ్చి, యాతని యంగడిలోనే కూరుచుండి, యతికుతూహలముతో పుస్తకమును జదువ నారంభించితిని. నేను పాఠశాలకుఁ బోకుండుట రెండవ నెలలోనే నాసహపాఠులవలన నా తల్లికిఁ దెలిసినది. అప్పుడామె నన్ను మందలించి, అడిగినతోడనే సత్యము చెప్పినందుకు గొంతసంతోషించి మిగతసొమ్మిచ్చి నా కా పుస్తకమును గొనిపెట్టి నన్ను మరలఁ బాఠశాలకుఁ బంపెను."

అప్పటి రాజమహేంద్రవరస్థితికిని యిప్పటి రాజమహేంద్రవరస్థితికిని నెంత వ్యత్యాసము గలదో పరికించితిరా? ఇప్పుడు రాజమహేంద్రపురమునఁ గావ్యకర్తనాభిలాషియగు నెట్టి విద్యార్థికి నైనను, ఎట్టి విద్యార్థినికైనను, ఎంత యధిక మూల్యము గల యాంధ్రగ్రంథమైనను, వచ్చుపడిన దగుకేని వ్యయప్రయాసములతో నవసరము లేకయె సులభసాధ్య మగుచున్నది. ఇట్టి యభివృద్ధికిఁ గారణమేమి? అప్పుడొక చిన్న యాంధ్రగ్రంథాలయమైనను లేని యా నగరమున నిప్పుడొక మహత్తరమైన యాంధ్ర గ్రంథాలయ మేర్పడి యుండుట కారణమని చెప్పుటకన్న వఱ యేమి చెప్పదగును? ఇప్పుడు మన యాంధ్రదేశమునందు రాజమహేంద్రపురముననే గాక పెక్కు పట్టణములలోను, పల్లెలలోను గూడ గ్రంథాలయములు పెక్కులు నెలకొల్పఁబడినవి. కావున నే యాంధ్ర గ్రంథాలయోద్యమ మవతరించి, వాని యభివృద్ధికిని వ్యాప్తికిని మహత్తరమైన కృషి సలుపఁ బూని, మహాభారమును సంతోష పూర్వకముగా శిరమున వహించి, నడచుచున్నది. ఇదెంతయుఁ బ్రశంసనీయము. ఈ యాంధ్ర గ్రంథాలయోద్యమము బయలు వెడలినది మొదలు నద్భుతములయిన మార్పులను, వికాసమును బుట్టించుచున్నది. దీనికి మార్గదర్శిని బరోడారాజ్యము నందలి గ్రంథాలయోద్యమముగాఁ గన్పట్టుచున్నది. మొదట నీ భరతఖండమున గ్రంథాలయోద్యమము నెలకొల్పి నడుపుచున్న మహనీయుఁడు బరోడా గాయకవాడీగారు. ఇమ్మహారాజు భరత ఖండమునఁ గల స్వదేశ సంస్థానాధీశ్వరులలో నాయకమణి యని చెప్పఁదగును. ఇమ్మహనీయుఁడు ప్రపంచము నంతటను సంచారము చేసి, పాశ్చాత్యదేశము లెట్లభివృద్ధి గాంచుచున్నవో యా మార్గముల నన్నిటిని గన్నులారఁగాంచి, యామార్గముల ననుసరించి, తనరాజ్యమున సంస్కారముల గావింప మొదలు పెట్టెను. ఆయన ప్రారంభించిన యుద్యమములలో నీ గ్రంథాలయోద్యమ మొక్కటిగా నుండెను. ఈ భూమండలమున నున్నతస్థానము నధిష్ఠించిన యమెరికా దేశముయొక్క ప్రాభవమునకంతకుఁ గారణము గ్రంథాలయోద్యమమేయని కనిపెట్టి ౧౯౧౦ సంవత్సరమున తనరాజ్యమున గ్రంథాలయోద్యమమును నెలకొల్పెను. నాటినుండియు నియ్యది యనుక్రమాభివృద్ధిఁ గాంచుచున్నది. దేశాభిమానియు, దృఢచిత్తుఁడునైన మహారాజు నడుపు నే యుద్యమము విజయప్రదము యి వర్ధిల్లకుండును? బరోడా గ్రం

థాలయోద్యమ చరిత్రమును గూర్చి పెక్కువ్యాసములు గ్రంథాలయ సర్వస్వములోను, ఆంధ్రపత్రికా సంవత్సరాది సంచికలలోను, ఆంధ్రపత్రికలలోను బ్రకటింపఁబడి యుండుటచేత దాని నిట మరల దెల్పుట మాని, యాంధ్రగ్రంథాలయోద్యమమును గూర్చియే కొంత వివరింపఁ బోవుచున్నాఁడను.

ఆంధ్రదేశ భాండాగార సంఘము.

బరోడా గ్రంథాలయోద్యమము భారతీయులలో నాంధ్రుల నాకర్షించినట్లుగా మఱియెవ్వరి నాకర్షించినట్లు కన్పట్టదు. అనుకరణయందు దాంధ్రులు ముందంజవేయువారనియెడు ప్రసిద్ధి యూరక పుట్టినది కాదు. అందును సదుద్యమము పట్టిన నాంధ్రులు వెడ మొగముఁ బెట్టువారుకారు. స్వాతంత్ర్యాభిలాషులు, జాతీయ తత్త్వవాదులు, జాత్యభిమానులు, స్వస్థాన వేషభాషా నిరతులు, కర్మాసక్తులు నగుటవలన నాంధ్రులు కేవలమనుకరణమునందు మాత్రమే తమ చిత్తమును బోనీక స్వజాత్యుచిత సంస్కరణ విధానములతో నవలంబించి యెట్టి యుద్యమమునయిన నడుప సమర్థతగలవారని వీరు పూనిన గ్రంథాలయోద్యమమే లోకమునకు వేనోళ్ళఁ జాటి చెప్పఁగలదు. చూడుడు. బరోడా గ్రంథాలయోద్యమమునకుఁ దరువాత నాంధ్ర గ్రంథాలయోద్యమమే భరతఖండమున వన్నెయు వాసియు, గాంచియున్నది. అయ్యది బరోడా మహారాజుగారి ప్రాపున వర్ధిల్లుచుండఁగా నియ్యది యాంధ్రుల స్వయంకృషి మాత్రముననె వర్ధిల్లుచున్నది. అచ్చటి యుద్యమ వ్యాప్తికి నేవిధమయిన యాటంకమును లేదు. మన యీ యుద్యమమునకో యెదుర్కొని నివారింపవలసిన యరిష్టములు పెక్కులు గలవు. అయిన నాంధ్రయువకుల యుత్సాహము ముంగట నే యరిష్టము నిలువంజాలదు. బరోడాలో గ్రంథాలయోద్యమము బయల్వెడలిన నాలుగేండ్లకు అనగా ౧౯౧౪ వ సంవత్సరమున విజయవాటికా నగరమున నెలకొనియున్న రామమోహన ధర్మపుస్తకభాండాగార సంఘముయొక్క సభ్యు లాంధ్రదేశమునందలి గ్రంథాలయములనుండి ప్రతినిధులను రావించి, వారలతో నాలోచించి, అప్పటికి నెలకొల్పఁబడియున్న గ్రంథాలయముల నభివృద్ధి పఱచుటకును, నవీన గ్రంథాలయముల స్థాపనచేయుటకును, గ్రంథాలయోద్యమ మేదేశములఁ బ్రఖ్యాతిఁ గాంచుచున్నదో యాదేశముల నీ విషయమయి జరుగు కార్యములను బరిశీలించి యాకార్యక్రమమును దేశకాల పాత్రములకు దగినట్లు మార్పుచేసి మనదేశమునఁ గూడఁ బ్రవేశపెట్టుటకును, ఆంధ్రదేశ గ్రంథ భాండాగార సంఘమను పేరుతో నొక సంఘము స్థాపింప నెంచి యీసంవత్సరమున నాంధ్ర మహాజన సభతోఁబాటు ఆంధ్రదేశగ్రంథాలయ ప్రథమ సభను సమావేశపఱచి పై సంఘము నేర్పరచిరి. నాటినుండియు నైసంఘమువారు అత్యంతోత్సాహమునఁ బనిచేయుచుంట మనము కన్నులారఁ గాంచుచున్నారము. ౧౯౧౪ వ సంవత్సరములో 'ఆంధ్రదేశ గ్రంథాలయసంఘ' మేర్పడు నాటికి ౧౩౩ గ్రంథాలయము లాంధ్రదేశమున గలవని లెక్కలవలనఁ దెలినది. ఇప్పటికాంధ్రదేశమున నించుమించుగా ౬౦౦ గ్రంథాలయములు గలవు. ఆంధ్రగ్రంథాలయోద్యమమును గూర్చిన వాఙ్మయము దినక్రమమునఁ బెఱుగుచున్నది. ఆంధ్రదేశగ్రంథాలయ సంఘము వారు చేయుపనిఁ గాంచి యుత్సాహవంతులము గావలసినదేగాని నిరుత్సాహముఁ

బొందవలసిన పనిలేదు.

### గ్రంథాలయ సర్వస్వము.

ఆంధ్రదేశ గ్రంథ భాండాగార సంఘము పక్షమున "గ్రంథాలయ సర్వస్వము" అను పేరిట నొక గ్రంథము ప్రకటింపఁబడుచున్నది. దీని భారమునంతను వహించి నడపుచున్నవారు శ్రీయుతులు అయ్యంకి వేంకట రమణయ్యపంతులుగారు. వీరు తమ జీవితమునంతను ఈ గ్రంథాలయోద్యమమునకు సర్పణముచేసి పాటుపడుచున్నందుకు నాంధ్రులు వీరి కెంతయుఁ గృతజ్ఞత జూపవలసియున్నది. కాగితము వెల పెరిగి కరవయియున్న యుద్ధకాలమున మంచి కాగితములపై చిత్రపటములతో సంవత్సరమునకు నాలుగు సంచికలుగాఁ బ్రకటింపుచు మాతృభాషా సేవను జేసి వందలకొలది రూప్యములను నష్టపెట్టుకొనిరి. మనదేశమునం దిన్ని గ్రంథాలయములు వెలసి యున్నప్పుడు గ్రంథాలయమున కొక్కప్రతిచొప్పున దెప్పించుకొని చందాల సరిగా నిచ్చినచో వీరింతనష్టమునకుఁ బాల్పడి యుండరు. ఇ వ్విషయమున నాంధ్రదేశ గ్రంథాలయముల వారుపేక్షాపరులై తోడ్పడకుండుట మిక్కిలి శోచనీయము. ఇట్లుండుట యాంధ్రదేశమునకు గౌరవప్రదము కాదు. ఆంధ్రదేశ సేవాతత్పరుడయిన యిమ్మహనీయుని పట్ల నాంధ్రులకు గౌరవము లేక పోలేదు. చెన్నపురిలో జరిగిన యాఱవ యాంధ్ర గ్రంథాలయసభలో వీరి దేశసేవాతత్పరతకు మెచ్చుకొనుచు నొక బంగారుపతకము నీయ గొందరు యువకులు ప్రయత్నింపగా సోదరులారా! నాకు బంగారు పతకము నొసగుట నన్ను గౌరవించుట కాదు. నా కార్యమునకు దోడ్పడుటయె నన్ను గౌరవించుటయని వారు చెప్పకొనసగా మీయుద్దేశ్యమేమని యడిగిరి. గ్రంథాలయ సర్వస్వమును ముద్రించుకొనుటకు నాకొక ముద్రాయంత్రము కావలసియున్నది. దానిని కొనదలచుకొని యున్నాడను. మీరు సహాయము చేయ దలచుకొన్నయెడల దానికి జేయుడు. అందువలన దేశసేవచేయుట కవకాశముండునని చెప్పినతోడనే యుదార గుణ సంపన్నులగు బారిష్టరు టంగుటూరి ప్రకాశము పంతులుగారు ౫౦౦ రూపాయలు విరాళము నొసంగుచున్నామని వాకొనగా గొందరు యువకు లభినివేశముతో గొన్ని వందలవరకు విరాళములను బ్రకటించిరి. ఎంతవర కీ యువకులు తమ విధ్యుక్తము నెఱవేర్చియుండిరో నాకు దెలియదుగాని వేంకటరమణయ్యగారు ముద్రాయంత్రమును గొనియున్నట్లు వినియున్నాడను. వీరు శీఘ్రకాలములోనే తమ పనిని ప్రారంభించి, యిదివరకు ముద్రింపఁ బడక నిలిచియున్న గ్రంథాలయసర్వస్వమును ముద్రించి, ప్రకటింతురుగాక యనికోరుచున్నాను. మనదేశమునందలి గ్రంథాలయములవారెల్లరును వారికి దోడ్పడి యొక్కొక్కప్రతిని దెప్పించుకొనుచు వారికను నధికోత్సాహముతో దేశసేవను సలుపుటకు సహకారు లగుదురుగాక యని ప్రార్థించుచున్నాడను. వీరు ౧౯౧౫వ సంవత్సరమున ఆంధ్రగ్రంథాలయ వృత్తాంత చరిత్రమును దెలుపు గ్రంథమును గూడ బ్రకటించియున్నారు.

### గ్రంథాలయ వ్యాప్తి.

ఉత్తర సర్కారులనియెడు గంజాం విశాఖపట్టణము, గోదావరి, కృష్ణా, గుంటూరు మండలములలోను నెల్లూరుమండలములోను గ్రంథాలయోద్యమము వ్యాప్తిగాంచుచున్నట్లు తదితరాంధ్ర మండలములలో వ్యాప్తిగాంచుచున్నట్లు లేదు. గంజాము మండలమున ౨౪

ను, విశాఖపట్టణ మండలమున ౨౩ ను, గోదావరి మండలమున ౧౪౦ లును, గుంటూరు మండలమున ౧౫౧ లును, నెల్లూరు మండలమున ౩౧ లును గలవు. చిత్తూరు, కడప, అనంతపురము, బళ్ళారి, కందనోలు (కర్నూలు) మండలములలో ౩౦ గ్రంథాలయములకన్న నెక్కువలేవు. చిత్తూరు ౯, కడప ౧౧, అనంతపురం ౪, బళ్ళారి ౪, కర్నూలు ౧, సేలము ౭, చెంగల్పట్టు ౨, చెన్నపురి ౬, బెంగుళూరు ౪, ఆంధ్రేతర దేశములలో ౧౧, హైదరాబాదు రాష్ట్రమున ౧౯ గ్రంథాలయములు గలవు. గంజాం, విశాఖపట్టణము, గోదావరి, కృష్ణా, గుంటూరు, నెల్లూరు మండలములలో మండల గ్రంథాలయసంఘము లున్నట్లు గన్పడుచున్నది. దీనికి గారణము గ్రంథాలయముల సంఖ్య పెరుగుచుండుటయేగాని మరి వేరు కారణము లేదు. పశ్చిమాంధ్రదేశమున నూతన గ్రంథాలయముల నెలకొల్పుటకయి యాంధ్రదేశ గ్రంథాలయసంఘము వారు విశేషముగా గృషి సలిపినగాని యాంధ్రదేశమున సమానాభివృద్ధిగానుపింపదు. అందును కర్నూలు మండలము యొక్క స్థితి మిక్కిలి శోచనీయముగనున్నది. కర్నూలు మండలములో 'శిరివేళ్ళ' యను గ్రామమున 'సుజ్ఞాన వర్ధనీ గ్రంథాలయ'మను పేరుతో నొక గ్రంథాలయము నల సంవత్సరములో స్థాపింపఁబడినదఁట. అందు ౯౪ గ్రంథములు మాత్రమున్నవఁట. ఆహాహా! ఏమి యీవింత? ఆంధ్రదేశములో కర్నూలుమండలము సుప్రసిద్ధమైన చరిత్రము గలది. సుప్రసిద్ధ శైవక్షేత్రమగు శ్రీశైలమును, వైష్ణవ క్షేత్రమగు - శోబలమును కర్నూలు మండలములోనివే. ప్రాచీనకాలమున శ్రీ పర్వతము (శ్రీ ...ము) ఒక మహాపట్టణముగా నుండెను. బౌద్ధయుగమునా డిందొక సంఘారామము గలదు. ఇచ్చట నొక మహావిద్యాలయ మాంధ్ర చక్రవర్తుల పోషణమున వర్ధిల్లెను, ఇందు తర్కశాస్త్రవేది, మహాతత్త్వవేత్త, మహాయాన బౌద్ధమతోద్ధారకుఁడైన నాగార్జునాచార్యుఁ డిందే కొంతకాలము నివసించియుండెను. అంత ప్రాచీనకాలమునకుఁ బోవనేల? ఆంధ్ర భాషాపోషకులగు కందనోలార్వీడు మొదలగు రాజులకు కర్నూలు మండలము నిలయముగా నుండెను. ఆంధ్రభాషలో నుత్తమ కావ్యముల రచియించిన మహాకవియగు పింగలి సూర్యనార్యునకు వాసస్థానముగా నుండెను. ఆంధ్ర మహాకవులగు కుమార ధూర్జటి, అందుకుల వెంకయ మొదలగువారు కృష్ణరాయవిజయము, నరపతి విజయము మొదలుగాగల చరిత్రప్రబంధములను రచించి యిచ్చటిరాజులకే యంకితము గావించి ధన్యులైరి. అట్టి యీ కర్నూలు మండలము మాతృభాషా సేవయందు వెనుకఁ బడియుండుట మిక్కిలి శోచనీయము. ఇంతటినుండి యైన కర్నూలు మండలాంధ్రులు తమ సోదరులను మేల్కొలిపి, గ్రంథాలయములఁ బెక్కింటిని నెలకొల్పి, మాతృభాషాసేవకు బూనుకొనవలయు నని వినయముతో హెచ్చరింపుచున్నాఁడను.

ఆంధ్రపత్రిక సంవత్సరాది సంచికలోఁ బ్రకటింపఁబడిన యాంధ్రదేశ గ్రంథాలయ పట్టికను గమనించిన యెడల రాజమహేంద్రపురమునందలి శ్రీగౌతమీ గ్రంథాలయ మగ్రస్థానమును బొందియున్నది. ఇయ్యది తొలుతఁ శ్రీ వీరేశలింగ పుస్తక భాండాగార మనుపేరిట శ్రీయుత నాళము కృష్ణారావుగారిచే ౧౯౦౦ సంవత్సరమున స్థాపింపఁబడి, మఱికొంతకాలమునకు గ్రంథాలయ పుస్తక భాండాగారముగా

మార్పునొంది, గత సంవత్సరము వనురాయ పుస్తక భాండాగారముతో సమ్మేళము గావింపఁబడి, నేడు గౌతమీ గ్రంథాలయమను పేరఁ బరగుచు, సుమారు పదివేల (౧౦౦౦౦) గ్రంథములతో విరాజిల్లుచు, వర్ధిలుచున్నది. దీనికింకను స్వంత భవన మేర్పడి యుండలేదు. అయినను చక్కని నిబంధనల నేర్పఱచుకొని రాజమహేంద్రయువకులచే మిక్కిలి జాగరూకతతో నడుపఁబడుచున్నది. మఱియు గోదావరి మండలమున నిదిగాక ౫౦౦౦ కంటె నెక్కువ గ్రంథములను గలిగియుండిన శ్రీ విద్యానంద పుస్తక భాండాగార మొకటి పిఠాపురమున విలసిల్లుచున్నది. వేయి గ్రంథములకన్న నెక్కువ గ్రంథములను సంపాదించి పెట్టియున్న గ్రంథాలయములు మఱి నాలుగు గలవు. ఇంతియగాక ౫౦౦ గ్రంథములకంటె నెక్కువగలవి ౨౫ గ్రంథాలయములు కలవు. గంజాము మండలమున బరంపురములోని శ్రీబర్హాంపురాంధ్ర భాషాభివర్ధనీ సమాజము ౨౦౦౦ గ్రంథములను గలిగియుండి యా మండలము నందలి గ్రంథాలయములలో నగ్రస్థానమును బొందియున్నది. దీనివెనుక బారువలోని శ్రీకృష్ణ దేవరాయ గ్రంథాలయము రెండవ స్థానము వహించియున్నది. మఱియు ౫౦౦ లకంటె నెక్కువ గ్రంథములను గలిగియున్నవి మఱినాలుగు గ్రంథాలయములు గలవు. విశాఖపట్టణ మండలమున విజయనగరము నందలి శ్రీ విజయాంధ్ర పుస్తక భాండాగార మగ్రస్థానమును బొందియున్నది. మఱియు ౧౦౦౦ కి పైఁబడినవి 3 గ్రంథాలయములును ౫౦౦ కు పైఁబడినవి ౨ గ్రంథాలయములును గలవు. కృష్ణామండలమున శ్రీరామమోహన ధర్మపుస్తక భాండాగార మెన్ని గ్రంథములు కలవో నేనిప్పుడు చెప్పఁజాలనుగాని స్వంతభవనముతో నొప్పుచు, నగ్రస్థానమును బొంది యున్నదని మాత్రము చెప్పఁగలను. ప్రస్తుత మియ్యదియే యాంధ్రదేశమున కేంద్రగ్రంథాలయముగా నొప్పుచున్నది. ఆంధ్రగ్రంథాలయోద్యమవ్యాప్తికై వీరే కృషి సలుపుచున్నారు. మఱియు కృష్ణా మండలమున 'అంగలూరు నందలి బాల సరస్వతీ పుస్తకభాండాగారము ౨౮౯ గ్రంథములతో ౨ వ స్థానమును వహించియున్నది. మఱియు నెల్లూరునందలి హిందూ యువజన సంఘమువారి గ్రంథాలయము ౯౬౩౬ గ్రంథములతో 3 వ స్థానమును వహించియున్నది. ఇదియును గాక ౫౦౦ లకు పైనను ౧౦౦౦ కి లోపలను గల గ్రంథాలయములు 3౦ కలవు. గుంటూరు మండలమున పెరుకల పూడియందలి జ్ఞానోదయ గ్రంథాలయము ౧౫౨౧ గ్రంథములతో నొప్పుచు నగ్రస్థానమును బొందియున్నది. గుంటూరు మండలమున ౧౦౦౦ గ్రంథముల కంటె నెక్కువ గలవి ౫ గ్రంథాలయములును, ౫౦౦ పైనను ౧౦౦౦ కి లోపలను గ్రంథాలయములు ౨౦ యును గలవు. నెల్లూరు మండలమున నెల్లూరిలోని తిక్కన పుస్తకభాండాగారము సుమారు 3౦౦౦ గ్రంథములతో నొప్పుచు నగ్రస్థానమును వహించి యున్నది. మఱియు గండవరమునందలి 'శ్రీరాజా రామమోహన రాయుల గ్రంథాలయము' సుమారు ౧౭౦౦ గ్రంథములతో నొప్పుచు రెండవ స్థానమును వహించియున్నది. ఇంతియ గాక ౫౦౦ గ్రంథములకంటె నెక్కువ గలవి మఱి నాలుగు గ్రంథాలయములుగలవు. చిత్తూరు మండలములో తిరుపతిలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరాన్న సమాజ భాండాగారము కొంచెము తక్కువగా ౧౦౦౦ గ్రంథములతో నొప్పుచు

స్థానము బొందియున్నది. రెండవది నారాయణ వరము నందలి హనుమద్గ్రంథాలయము. ౨౧౬ గ్రంథములతో నొప్పుచున్నది. మొదటి దానికి నెల వరుమానము ౫ రూపాయలయినను రెండవ దానికి నెల వరుమానము రు ౨౬-౯-౦ లు. రెండవదియే యెక్కువ చురుకుదనముతోను, అభినివేశముతోను కృషి సలుపుచున్నట్లు కన్పట్టుచున్నది. కడపమండలమున కడపలోని శ్రీ రామకృష్ణ సమాజ భాండాగారము ౧౬౨౦ గ్రంథములతో నొప్పుచు నగ్రస్థానమును బొందియున్నది. అనంతపుర మండలమున విద్యార్థిసంఘ పుస్తకాలయము ౨౫౧౦ గ్రంథములతో నొప్పుచు నగ్రస్థానమును బొందియున్నది. బళ్ళారి మండలమున 'ఆనెగొంది' పట్టణము నందలి వివేకవర్ధనీ భాండాగారము ౧౦౦౦ గ్రంథములతో నొప్పుచున్నది. కర్నూలు మండలములో శిరువేళ్ళ గ్రంథాలయమున ౬౮ గ్రంథములు కలవట! హైదరాబాదు రాష్ట్రమున హైదరాబాదులోని శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయము ౧౮౪౫ గ్రంథములతోను, సికింద్రాబాదు నందలి యాంధ్రయువజన సంఘమువారి గ్రంథాలయమును హనుమకొండలోని శ్రీ రాజరాజాంధ్రభాషానిలయమును ౧౦౦౦ గ్రంథములతోను నొప్పుచున్నవి.

పిమ్మట సూరి నరసింహశాస్త్రిగారు ఈ గ్రంథాలయసంఘమువారు గత సంవత్సరము చేసిన కార్యనివేదికను చదివిరి:—

శ్రీ పరమేశ్వరుని కృపాకటాక్షమున నే డిచ్చట సప్తమ ఆంధ్రదేశ గ్రంథాలయ ప్రతినిధుల సభను జరుపుటకు సమావేశ మైతిమి. కడచిన సంవత్సరము నవంబరు మాసములో రాజధానినగర మగు చెన్నపట్టణమున మన యారవ సభను మిక్కిలి జయప్రదముగా నిర్వర్తించితిమి. ఆసభతో పాటు అఖిలభారతగ్రంథాలయ సభకూడ జరిగియుండె ననియు, ఆసభను సమావేశ పరుచుటకు మనమే ముఖ్యకారకుల మనియు మీకు తెలిసిన విషయమే. ఆ సభకు బరోడా, మైసూరు, పుదుక్కోట, తిరువాన్కూరు, నైజాముసంస్థానములనుండియు, మహారాష్ట్ర దేశమునుండియు, ప్రతినిధులు వచ్చుటయే గాక దొరతనము వారి యుత్తరువు ప్రకారము కలకత్తా ఇంపీరియల్ లయిబ్రరి కార్యనిర్వాహకులును, బొంబయి విశ్వవిద్యాలయ లయిబ్రరి కార్యనిర్వాహకులును కూడ వచ్చియుండిరి. అప్పుడు మన యుద్యమముపట్ల వారందరు చూపిన గౌరవమును, సానుభూతియు, అపారము. దొరతనమువారి సహాయము లేకయే కేవలము ప్రజల యాసక్తిమూలముననే యావిర్భవించి తన్మూలముననే ప్రవృద్ధినొందుచున్నది అఖిలభారతదేశమం దంతటను మన దేశ గ్రంథాలయోద్యమ మొక్కటియే. బరోడా రాష్ట్రమున ఈ యుద్యమము మొలకలెత్తక పూర్వమే మన దేశమున గ్రంథాలయోద్యమము ప్రారంభమైనది. ఈ రెండు కారణములనుబట్టియు మన యుద్యమము ప్రతి రాష్ట్రమునుండి వచ్చిన వారివలనను పొగడ్తను గాంచగల్గెను. ఆసభతోపాటు గ్రంథాలయ వస్తుప్రదర్శనము కూడ జరిగెను. ఆ వస్తుప్రదర్శనప్రారంభోత్సవము మనగవర్నరుగారగు హిస్‌యక్సలెన్సీ లార్డు వెల్లింగ్డనుగారి యధ్యక్షతక్రింద జరిగినది. వారా సందర్భమున నుపన్యసించుటలో తమ కీ యుద్యమమందుగల సంపూర్ణసానుభూతిని విశదీకరించిరి. వస్తుప్రదర్శనశాలలో మనవస్తువులన్నిటిని ప్రత్యేక మొకభాగమున

ప్రదర్శించితిమి. వాని నన్నిటిని శ్రీవారు తిలకించి తమపరిపాలనలో చేరిన దేశమున ఈ యుద్యమ మింతశ్లాఘాపాత్రముగ వ్యాప్తి నొందుచుండ వారి కంతవఱకు తెలియకుండుటకు వారచ్చెరువొందిరి. మనయుద్యమమును గూర్చి హిందూపత్రికాధికారులును, దేశభక్తాగ్రేసరులు నగు శ్రీమాన్ కస్తూరి రంగయ్యంగా రిట్లు ప్రశంసించిరి.

"ధర్మపుస్తకభాండాగారముల నెలకొల్పు ఉద్యమములలో కేవలము ప్రజలచే నిర్వహింపబడునది ఆంధ్రదేశగ్రంథాలయోద్యమము. ఈ యుద్యమము మనదేశమందు తెలుగు జిల్లాలన్నిటిలోను వ్యాపించియున్నది. దేశాభ్యుదయ కారకమగు నుద్యమములలో నగ్రగణ్యమగు దీనిని వ్యాపింపజేయు బుద్ధిమంతుల యాదర్శములును, ఉద్దేశ్యములును మిక్కిలి ప్రశంసనీయములు. ఇంతవరకును వారి యుద్యమము జయప్రదముగ వ్యాపించుచున్నందులకు మనమందరము సంతసింపవలయు. 'స్వదేశ పరదేశ గ్రంథాలయములు' అను శీర్షికతో ఆంధ్రదేశ గ్రంథాలయోద్యమ్యులగు సూరి వెంకటనరసింహశాస్త్రిగారిచే వ్రాయబడిన పుస్తకరాజమందు గ్రంథాలయోద్యమ వ్యాప్తియు, నయ్యది జాతీయాభ్యుదయమున కింతవర కెన్నివిధముల సహాయ పడినదియు తేటతెల్లముగ తెలుపబడినది. ఈ గ్రంథమందు శాస్త్రి గారు గ్రంథాలయోద్యమమువలన నీ క్రిందిలాభముల నిర్దేశించియున్నారు-దేశభాషలయందు గ్రంథములు వృద్ధిజెందుటయు, వ్రాసిన చారిత్రక శాస్త్రీయగ్రంథములు ముద్రించుటకు తగిన సౌకర్యము పెంపొందుటయు, దేశాభిమానము జనసామాన్యహృదయము నాకర్షించుటయు మున్నగు లాభము లీ యుద్యమమువలన సిద్ధించును.

"మనరాజధానియందును, ఇతరరాష్ట్రములందును, ప్రముఖులందరకు నీ గ్రంథరాజమవశ్యపఠనీయము. ఈ గ్రంథముచూచినచో తెలుగు జిల్లాలలో నెట్టి మహోద్యమము వ్యాపించుచున్నదో తెలియుటయే కాక, ఇంతవరకు నిట్టి సదుద్యమము నుపేక్షించినవారెంత పాటుపడవలయునో విశదమగును."

ఇందువలన మన యుద్యమమున కెట్టి ప్రాముఖ్యతయు, ఎట్టిప్రచారణయు ఇంతవరకు లభించెనో తమకు విదితము కాకపోదు. కడచిన సభ జరిగిన ఆరుమాసములుకూడ జరగక పూర్వమే మనము తిరిగి సమావేశమగుచుండుటచేత ఈస్వల్పకాలమందలి ఉద్యమచరిత్రనుగూర్చి చెప్పవలసిన సంగతులు ఎక్కువగా లేవు. విషయములు తక్కువైనను ప్రతివిషయమునకును ప్రాముఖ్యతమాత్రము మెండు.

మన గవర్నరుగారికి గ్రంథాలయోద్యమమందుగల సానుభూతినిగూర్చి యిదివరకే ప్రశంసించియుంటిని. వారీ యుద్యమప్రచారణతో కూడిన పనులన్నియు నూతనముగా స్థాపింపబడిన పబ్లిసిటిబోర్డుద్వారా జరిపెదమని సెలవిచ్చిరి. ఆసావకాశము ననుసరించి ఈ యుద్యమమును గూర్చిన విషయములన్నియు పబ్లిసిటి ఆఫీసరుగారగు జే. టి. గ్విన్నిగారికి విపులముగా నివేదించి వారినికూడ మనయుద్యమముపట్ల మిక్కిలి అభిమానులుగ చేయగల్గితిమి. ఇందుకు ఫలితముగ గ్రంథాలయోద్యమమునకు దొరతనమువారు సహాయము చేయుటనుగూర్చి కొంతవిచారణ జరుగుటకు ప్రారంభమాయెను. ఈసమయమున ఆంధ్రనాయకు లగు శ్రీయుత గౌరవనీయు లగు కొండా వెంకటప్పయ్యపంతులుగారు గ్రంథా

లయములకు స్థానిక ప్రభుత్వపు బొక్కసము నుండి ద్రవ్య మొసగుటకు దొరతనమువారిని కోరుచు తీర్మానము నొకదానిని శాసన నిర్మాణసభయం దుపపాదించిరి. దానిని దొర తనమువారంగీకరించిరి. ఈ సంవత్సరమునకు రు 20,000 లు నీయుద్యమమునకొరకై వెచ్చించుటకాజ్ఞనిచ్చిరి. ఆసొమ్మెట్లు పంపిణిచేయవలయుననువిషయము ఇప్పుడు దొరతనమువారి యాలోచనలో నున్నది. ఇందును గూర్చి మనము విచక్షణబుద్ధితో నాలోచించి మనయభిప్రాయము నీసభయందు తెల్పవలసియున్నది. దొరతనమువారు ద్రవ్యమిచ్చుచున్నారుగదా యని మనము వెంటనే దానిని ముందువెనుక చూడకుండ పరిగ్రహించుట మన యుద్యమమునకు శ్రేయస్కరము కాదు. మన యుద్యమాభివృద్ధికి అంతరాయము కల్పించునదిగా యుండనప్పుడే మన మీ ద్రవ్యమును స్వీకరించవలెను. ఈ సందర్భమున ఒక విషయము జ్ఞప్తియందుంచుకొనవలెను. మన గ్రంథాలయములు ప్రత్యేక ప్రత్యేక వ్యక్తులచే వేరువేరు స్థలములయందు ఆయాదేశ కాలపాత్రములకు తగినట్లు ఉద్భవించినవై యున్నవి. కాబట్టి ప్రతి ప్రతిష్ఠాపనకు ప్రత్యేకవ్యక్తిత్వముండియే యున్నది. వీని నన్నిటిని కరగి పోతపోసి, అన్నిటిని ఒకటే అచ్చున గ్రుద్దుటకు మనమెప్పుడు నంగీకరించకూడదు. అట్టిపనికి తోడ్పడు ప్రయత్నమునకును మనము సహకారులము కాకూడదు.

రెండవ విషయము:—మన గ్రంథాలయములు కేవల గ్రంథనిక్షేపములుగా నుండుటయేగాక "లోకోభిన్నరుచిః" అను నార్యోక్తి ననుసరించి జనసామాన్యమందలి ప్రతివ్యక్తికిని వారివారి అంతరములకును వాడివారి రుచులకును అనువగురీతిని జ్ఞానదానము చేయుట ఈ ప్రతిష్ఠాపనలవిధియని మనము మొదటనుండియు చాటుచునే యున్నాము. ఈసాంప్రదాయము ననుసరించి ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘ పక్షమున బెజవాడ రామమోహానధర్మపుస్తక భాండాగార భవనమున ఏప్రియల్ 16 వ తేది మొదలు 3 వారముల పర్యంతము విద్యావ్యాసంగము జరిగినది. సుప్రసిద్ధపండితోత్తములగు ఆంధ్రులు మండువేసవియందు బెజవాడపట్టణమున కేతెంచి పలుశాస్త్రములయందు విద్యాదానమొనర్చి ఆంధ్రలోకమునకంతకు కృతజ్ఞతాపాత్రులైరి. ఈ యుపన్యాసములు కేవల విద్యార్థులకే ఉపకరించుట యటుండ ఇందుమూలమున ఆంధ్రలోకమునకంతకును, ఆంధ్రభాషకును ఎక్కువ లాభము చేకూరెనని చెప్పుట యతిశయోక్తికాదు. విజయనగరం మహారాజుగారి సంస్కృతకళాశాల విద్వాంసులగు శ్రీయుత మామిడిపూడి వెంకటరంగయ్యగారు "అర్థశాస్త్రమును" గూర్చి ఉపన్యాసములను పుస్తకరూపమున రచించియున్నారు. ఈ గ్రంథము కొలదికాలములో ముద్రింపబడును. శ్రీయుత వేమవరపు రామదాసుపంతులుగారు రాజ్యాంగమందు పౌరునకుగల హక్కుబాధ్యతలను గూర్చి రచించిన ఉపన్యాసములను వారి స్వంతఖర్చుపై అచ్చొత్తించి ప్రచురించెదమని వాగ్దానమొనర్చిరి. శ్రీయుత దంటు శ్రీనివాసశర్మగారు "నిధులు" (బ్యాంకులు), (Currency) "మారకపద్ధతి" అను విషయమును గూర్చి తెలుగులో ఉపన్యాసములు రచించియున్నారు. వీటినికూడ కొలది కాలములో అచ్చొత్తించగలము. మ. రా. శ్రీ కోలవెన్ను రామకోటేశ్వరరావుగారు "ఐరోపాఖండచరిత్రము"ను గూర్చి ఒక గ్రంథము

రచించుచున్నారు. శ్రీయుత దంటు శ్రీనివాస శర్మగారు నూతనముగా రాధాకుముద ముకర్జీగారు రచించిన "హిందూదేశమందలి స్థానిక పరిపాలనమును" గూర్చిన గ్రంథమును తెలుగుభాషలోనికి అనువాదము చేయుచున్నారు. ఈ వ్యాసములు కృష్ణాపత్రికలో ప్రచురింపబడుచున్నవి. రాజ్యాంగశాస్త్రమును గూర్చి కూడ కొన్ని కరపత్రములు తయారైనవి. కొన్ని యగుచున్నవి ఈ విధమున విద్యావ్యాసంగము జరుపుటకు యితరములగు ఆంధ్రపట్టణములయందుగూడ ప్రయత్నములు చేయుదురని నమ్ముచున్నాను.

గుంటూరుజిల్లా నర్సారావుపేటయందలి గ్రంథాలయ సంఘమువారు వారి గ్రంథాలయమును గుంటూరుమండల గ్రంథాలయముగా నేర్పరచుటకు ప్రయత్నములు చేయుచున్నారు. అందుకొరకై యింటి నొకదానిని కొనియున్నారు. మన నూతన రాజకీయ పరిస్థితులకు తగినట్లు తేటతెలుగు మాటలతో రాజకీయ విషయములను కరపత్రములు ప్రచురించుట మూలమున ఆంధ్రలోకమున కంతకును బోధించుచున్నారు. వీరి యుద్యమము ప్రస్తుత కాలమున మనకెక్కువ యావశ్యకమైనదై కడు ప్రశంసార్హముగా నున్నదని వేరుగా చెప్పనక్కరలేదు.

ముద్రణయంత్రము:—కడచిన గ్రంథాలయసభకు వచ్చినవారు ఆసభయందు ఈ సంఘమునకు మొదటినుండియు కార్యదర్శిగా నుండి రాత్రియనక పగలనక, యెంతో దరిద్ర్యనష్టమునకోర్చి తమ శక్తియుక్తుల నన్నిటిని మాతృదేవతారాధనకు నర్పణచేసిన శ్రీయుత అయ్యంకి వెంకటరమణయ్యగారిని గౌరవించుట కొకతీర్మానము సభలో ప్రవేశపెట్టిరనియు, వారికి స్వయముగ వర్తించు గౌరవమును దేనిని స్వీకరించుటకు వారొల్లకుండుటచే వారు వినియోగించుకొన్న సేవావ్రతమును అభివృద్ధి నొందించుటకు తగు పరికరములను వారికి కూర్చి యిచ్చుటయే వారిని గౌరవించుట యని యెంచి అందుకొరకై ఒక ముద్రణయంత్రమును కొని వారి కిచ్చుటకు తీర్మానించుటయు, తమకు జ్ఞప్తియుండియే యుండును. ఈ యుద్యమమును కార్యసాఫల్యము నొందించుటకు ఆంధ్రదేశ సుప్రసిద్ధ నాయకులలో అగ్రేసరులును అప్రతిమాన వితరణశాలియు నగు శ్రీయుత టంగుటూరి ప్రకాశంగారు బద్ధకంకణులైయున్నారు. శ్రీయుత వావిళ్ల వెంకటేశ్వరశాస్త్రిగారు ఇందుకొరకై స్వహస్త పరహస్తములచే కడు సహాయము చేయుచున్నారు. కొంతవరకు పరికరములు సంపాదించుటయైనది. యంత్రము కొనబడినది. కొంతవరకు మూల్యము అర్పింపబడినది. ఇంకా కొంత పూర్తి కావలసియున్నది. ఈ యుద్యమము సఫలమగుటకు శ్రీయుత యస్. శ్రీనివాసఅయ్యంగారు కె. శ్రీనివాసఅయ్యంగారు మొదలగు మన తమిళసోదరులు కూడ సహకారులుగానుండుట మిక్కిలిసంతోషమైన సంగతి. అచిరకాలములోనే ఈ ముద్రణయంత్రము బెజవాడ పట్టణమున అమర్పబడి, పని ప్రారంభమగుటకు పరమేశ్వరు డనుగ్రహించుగాక.

ఆ ముద్రణయంత్రము పని ప్రారంభించిన తరువాత మన సంఘముతో కూడిన కృషి యత్యధికముగా నిర్వర్తింపబడునని నేను వేరుగా చెప్ప నవసరములేదు.

గ్రంథాలయ సర్వస్వము:—శ్రీ వెంకటరమణయ్య పంతులుగారు ఈఅచ్చుపనిముట్లు సంపాదించుటయందు తమ యవకాశమును తమ ద్రవ్యమును వినియోగించుచుండుటచే

గ్రంథాలయసర్వస్వముయొక్క ప్రకటన సంతృప్తికరముగా జరుగకుండుటకు కారణమాయెను. ఇందుకు ఆంధ్రలోకము క్షమించెదరని వేడుచున్నాను.

ఉద్యమనిర్మాణము:—మన యుద్యమము ఒకవైపున సహకారోద్యమముతో సఖ్యమొనర్చుచు మరియొకవంక ఆంధ్ర బాల భటోద్యమమునకు మాతృస్థానము నలంకరించుచున్న సంగతి మీకందరకు విదితమే. గ్రంథాలయముల కనుబంధముగ బాలభటుల జట్టులు యేర్పడుట చాలా చోట్ల చూచుచునే యున్నాము. ఎచ్చట నిర్మలాంతఃకరణతో దేశసేవావ్రతము నసుష్ఠించుటకు ప్రసిద్ధులు సమావేశమగుచున్నారో ఆ ప్రదేశము దేశోద్ధారకములగు ఉద్యమములన్నిటికి యాలవాలమగును. మన దేశమున స్వపరిపాలనా మహావృక్షము తిరిగి చిగురులెత్తి పుష్పఫలశోభితము కావలసియున్నది. ఇందుకు మన పల్లెటూండ్లను బాగుపరచుట మొదటిపని. పల్లెటూండ్ల ఆర్థిక పరిస్థితులను బాగుపరచుటకు పరపతి సంఘములును, విద్యాసంపత్తిని అభివృద్ధిచేయుటకు రాత్రి పాఠశాలయు పగటిపాఠశాలయు, గ్రంథాలయమును ఆరోగ్యమును వృద్ధిపరచుటకు ధర్మవైద్యశాలయు, నీటివసతులు సమకూర్చుటకు ఇరిగేషన్ పంచాయతీయును, అడవి యిబ్బందులను తొలగించుటకును యువకులను సేవావ్రతులుగా చేయుటకును బాలభటుల జట్టులును అడవి పంచాయతీలును మన పల్లెటూండ్లయందావిర్భవించుచున్నవి. ఈ సంఘములన్నిటి యందును కార్యదక్షత వహించు సూత్రధారులు ఒకరో యిద్దరో ప్రతి పల్లెటూరు యందునుండుట ఈవిషయమం దనుభవము కలవారికి తెలిసిన విషయమే. కావున ప్రతి గ్రంథాలయ సంఘమువారును వారి ప్రతిష్ఠాపన కొకభవనము నిర్మించి అందీసంఘములన్నిటికిని స్థాయి నేర్పరుచుట అవసరమైనపని. ఇట్టిపని కృష్ణాజిల్లా భీమవరమున జరిగియున్నది. ఈ విషయమునుగూర్చి దేశాభిమానులు ఆలోచించి మనపల్లెటూండ్లు బాగుపడుటకు తగువిధానము నవలంబించుటకు కోరుచున్నాను.

మండల గ్రంథాలయములు:—మండల గ్రంథాలయ నిర్మాణమునుగూర్చి కొలదికాలముక్రిందట తీవ్రమైన ప్రయత్నములు చేయుటకు ప్రారంభించితిమి. రాజమహేంద్రవరమందలి సుప్రసిద్ధ గ్రంథాలయములు రెండు గౌతమీ గ్రంథాలయమను పేరుతో కలసిపోయి ఆప్రాంతమున కంతకు ఆగ్రంథాలయము కేంద్రగ్రంథాలయస్థానము నలంకరించుచున్నది. మన నర్సారావుపేట సోదరులు తమ గ్రంథాలయమును గుంటూరు మండల గ్రంథాలయముగా నిర్మాణము జేయుటకు చేయుచున్న ప్రయత్నముల నిదివరకే నివేదించియున్నాను. మన సభ యిచ్చట సమావేశమగుటకు దృష్టాంతముగ మన నంద్యాలపురమందలి ఆంధ్ర శారదాగ్రంధనిలయము, కర్నూలు మండల గ్రంథాలయముగ నిర్మాణమగుటకు ఈ క్షేత్రాధిష్ఠాన దేవతయగు నందీశ్వరుడును, ఆమహాదేవుడును అనుగ్రహింతురు గాక.

అనంతపురము మండలమందు ప్రజోపయుక్తములగు ఉద్యమములు మిక్కిలి గాఢముగా వ్యాప్తినొందుచుండుట మనకందరకు తెలిసిన విషయమే. ఈ సంవత్సరము ఉరవకొండలో టి. శివశంకరంపిళ్లగారి యాజమాన్యము క్రింద ఆమండల గ్రంథాలయసభ కూడినది. సభ్యులకు మాననీయులగు హంప

య్యగారు ఆతిథ్యమొసగిరి. వీరిద్దరుచేసిన మహోపన్యాసములవలన గ్రంథాలయోద్యమము యొక్క ప్రాప్యములు కార్యవిధానము ఎంతవిరివిగా మన యాంధ్రదేశమున వ్యాప్తిచెందినది ఎంతగాఢముగా కార్యాచరణకు వచ్చుచున్నది మనకు వ్యక్తము కాకలదు. ప్రతితాలూకాకును ఒక ఉద్యమప్రచారకుని నియమించుటకు ఆసభయందు తీర్మానించివారల పోషణ భృతికై ద్రవ్యము వెంటనే సమకూర్పబడినది. తక్కిన మండల గ్రంథాలయ సభలు ఇంకను కూడలేదు.

ఆర్థికస్థితి:—మా యుద్యమ ప్రచారణను శ్రీయుత అయ్యంకి వెంకటరమణయ్యగారి వంటి ఉద్యమప్రచారకులే అమూల్యధనము. ఎవరికి కావలసినఖర్చులు వారే భరించుచు పెద్దపను లేవైన జరుగవలసి వచ్చినప్పుడు ఉదారుల సహాయమున నీయుద్యమమును నిర్వర్తించుచున్నాము. కేంద్రగ్రంథాలయ పక్షమున ఇటీవల జరిగిన విద్యావ్యాసంగమున కంతకును మ. రా. శ్రీ. టంగుటూరు ప్రకాశంపంతులుగారే ఖర్చును భరించిరి. ఇందుకగు వ్యయమునకును గ్రంథప్రకటనకును రు. 500 లు ఇచ్చుటకు వాగ్దాన మొనర్చి రు 250 లు ఇదివరకే ఇచ్చివేసిరి. మామూలుగా జరగవలసిన ఖర్చులన్నియు బెజవాడ రామమోహన ధర్మపుస్తక భాండాగార ద్రవ్యము (కేంద్రగ్రంథాలయ ద్రవ్యము) నుండి భరించబడినవి.

కేంద్ర గ్రంథాలయము:—కేంద్ర గ్రంథాలయ భవనముయొక్క రెండవ అంతస్తును కట్టించుటకు వాగ్దాన మొనర్చిన శ్రీయుత కవుతా సూర్యనారాయణరావు పంతులుగారు పని ప్రారంభించిరి. అచిరకాలమున వీరీపనిని పూర్తిజేసి ఆంధ్రలోకమునకు కృతజ్ఞతాపాత్రులగుదురని వారిని వేడుచున్నాము.

గత సంవత్సరములందు వలెనే దసరా ఉత్సవములను కేంద్ర గ్రంథాలయమున మిక్కిలి జయప్రదముగా నిర్వర్తించితిమి. ఆ పండుగలలో ప్రతిదినమును భాగవత కాలక్షేపమును జరిపితిమి. హరికథలు కూచిపూడి భాగవతము జంగం కథలు మొదలగు జ్ఞానాభివృద్ధికాయక మగునట్టియు ప్రజారంజక మగునట్టియు సాధనముల నవలంబించితిమి.

స్థానిక సంఘముల సహాయము:—బెజవాడ పురపాలక సంఘమువారు ఆ పట్టణ రామమోహాన గ్రంథాలయమునకు నెం 1కి రు 40 చొ॥న విరాళము నిచ్చుచున్నారు. గుడివాడ తాలూకాబోర్డువారును, అంగలూరు గ్రంథాలయమునకును, దొండపాడు గ్రంథాలయమునకును ఉదారముగు ధనసహాయము చేయుచున్నారు.

గ్రంథాలయములు, దేవాలయములు:—గుంటూరు పట్టణమందలి సుప్రసిద్ధన్యాయవాదులలో నొకరగు మహారాజశ్రీ పాటిబండ సూర్యనారాయణరావు పంతులుగారు అమితముగు ధనవ్యయమొనర్చి ఆంజనేయాలయమునకును ధర్మపుస్తకభాండాగారమునకును అనువగు భవనమును నిర్మించుచున్నారని వెనుకటి వార్షికవృత్తాంతమున ప్రచురించియుంటిమి. క్రిందిఅంతస్తులో గ్రంథాలయమునకును, పఠనమందిరమునకును, ఉపన్యాసము లొనర్చుటకును స్థానమేర్పరిచి, పై అంతస్తున శ్రీ ఆంజనేయస్వామిని ప్రతిష్ఠచేసి, స్వామివారి విగ్రహమును గర్భాలయమున మరుగుపరచక అప్రయత్నపూర్వకముగనే ఈశ్వరసందర్శనము ప్రజలకందరకు లభించునట్లొనర్చి, గ్రంథాలయోద్యమ చరిత్రయందు నూతనశకమును ప్రారంభించిరి. ఇంకనితర

చోట్లకూడ భవననిర్మాణకార్యములు జరుగుచున్నవి.

గ్రంథాలయచరిత్ర—సంచార కార్యదర్శి:— వెనుకటి సంవత్సరములలో గ్రంథాలయ చరిత్రను ప్రచురించుచుంటిమి. కడచిన సంవత్సరమున అట్లు చేసియుండలేదు. గ్రంథాలయముల సంఖ్య 600 ల వరకు హెచ్చెనని తెలియుచున్నది. చరిత్ర ప్రచురింపవలసి వచ్చినప్పుడు సంపూర్ణముగా ప్రచురించవలెను. ఇందుకు ఉద్యమ ప్రారంభదశలో శ్రీయుత అయ్యంకి వెంకటరమణయ్యగారును, ఉద్యమ ప్రచారకులు కొందరును గ్రామములవెంట కొంత సంచారమొనర్చి ఉద్యమచరిత్రను ప్రచురించుటకు సహాయభూతులైరి. సంచార కార్యదర్శి యొకరైనను ఇందునుగూర్చి కృషి చేసినగాని ఈ చరిత్ర ప్రచురించుటకు వీలుండదు. ఇట్టి లోపమును ముందు సంవత్సరము పూర్తిచేయగలైదమనియాశనొందుచున్నాము.

ముగింపు :—ఇప్పటికి మన యుద్యమము దేశమందంతట వ్యాప్తినొందినది. ప్రజానాయకుల మనోవీధి నధిష్ఠించినది. దొరతనము వారి మన్ననల నందినది. ఇక ఉద్యమము స్పష్టము నుండి, ప్రజోపయోగకరమై, ఆంధ్రలోకమున కంతకు నిత్యసౌభాగ్యము నొసర్చునట్లు చేయు బాధ్యత ఆంధ్రయువకులపై, అందు ... ఆంధ్రగ్రంథాలయోద్యమప్రచా... ...చున్నది.

...రువాత బెల్లంకొండ రాఘవరావు ...టూరుమండల గ్రంథాలయముల ...గురించి మాటలాడిరి. గాడేప ...నారాయణశర్మగారు గోదావరిమం... ...లయముల స్థితినిగురించియు, నా... ...వాసుదేవరావుగారు అనంతపు... ...లయములను గురించియు, గద్దె రంగయ్య నాయుడుగారు చెన్నపురి గ్రంథాలయములను గురించియు, కుప్పా శ్రీరామశర్మగారు తెనాలితాలూకా గ్రంథాలయములను గురించియు, బూదూరు రామానుజులురెడ్డిగారు చిత్తూరుమండల గ్రంథాలయములనుగూర్చియు మాటలాడిరి.

తరువాత ఈ క్రింది తీర్మానములు సభలో చేయుబడినవి.

### దొరతనము వారి సహాయము.

శనగపల్లి రామస్వామిగుప్తగారీ క్రింది తీర్మాన ముపపాదించిరి.

గ్రంథాలయోద్యమ ప్రచారణమునకై రాష్ట్రీయద్రవ్యమునుండి ఖర్చుపెట్టులకుగాను ప్రారంభించి ఈ సంవత్సరమునకు 20 వేల రూపాయలు గ్రాంటును ఇచ్చినందులకు స్థానికప్రభుత్వమువారికి ఈ సభవారు వందనము లర్పించుచు దొరతనము వారొసంగెడి ధనము ... సంవత్సరము హెచ్చించునదిగా ఉండవలెననియు, ఇచ్చుద్రవ్యము ప్రతిసంవత్సరము ఈ ఉద్యమప్రచారణకై చాలినంతగా నుండవలెననియు- ఈ ద్రవ్యమును ఈ ఉద్యమప్రచారణయందు పనిచేయుచున్న అధికారుల సంఘముగా నేర్పరచి వారి అంగీకారముతో పంచిపెట్టించవలెననియు, ఈ సభవారు దొరతనమువారిని ప్రార్థించుచున్నారు.

పొట్నూరి స్వామిబాబుగారు తీర్మానమును బలపరచిరి. సభవారిచే తీర్మాన మేకగ్రీవముగా నంగీకరింపబడినది.

### దానిని ఖర్చుపెట్టు విధానము.

సూరి నరసింహశాస్త్రిగారి తీర్మానము నుపపాదించిరి.

"మొకటితీర్మానములో చెప్పబడిన అనధికారసంఘ మేర్పడుటకు కాలవ్యవధి ...పని డల దొరతనమువారీ సంవత్సరము దయచేసిన

సొమ్మును వెచ్చించుటకుగాను సభవారీ విధానమును సూచించుచున్నారు.

ఈ సంవత్సరపు గ్రాంటునంతను సంచార గ్రంథాలయముల చేర్పరచి వానిని నడపుటయందు వెచ్చించుటకు ఈ సభవారు ప్రార్థించుచు, అట్టి యుద్యమము మాజిరికి ప్రతి జిల్లాయందును కొన్ని తాలూకాలలో ఈ ద్రవ్యముతో ప్రారంభించవలయుననియు ఈ సభవారు ప్రార్థించుచున్నారు.

అట్లు చేయక స్థాయిగ్రంథాలయములకొరకై ఈ సొమ్మును వెచ్చించుటయె యుచితమని దొరతనమువా రంగీకరించుచో ఈ ద్రవ్యము నంతను పుస్తకములు కొనుటకై గ్రంథాలయముల కిచ్చుట యుచితమని దొరతనము వారికి ఈ సభవారు నివేదించుచున్నారు.

ఈ సొమ్మును పంచిపెట్టుటయందు కేవలము స్థానికముగనే పనిచేయునవి కాక ఆయా ప్రాంతములందుండు గ్రంథాలయములకు సహాకారముగా ఇదివరలో నుండినట్టిగాని, అట్టిపనులు చేయుటకు పూనుకొనినట్టిగాని కేంద్రగ్రంథాలయముల కెక్కువ సహాయమును తదితరగ్రంథాలయములకు తక్కువసహాయమును చేయుటకును ఈ సభవారు దొరతనము వారిని ప్రార్థించుచున్నారు.

ఇదివరలో ఆంధ్రదేశమున గ్రంథాలయోద్యమ ప్రచారణనుగురించి దొరతనమువారి సహాయము లేకయే తృప్తికరమగు అభివృద్ధి జరిగియుండుటచే దొరతనమువారి గ్రాంటునుండి అధమపక్షము 2/3 వంతును ఆంధ్రదేశ గ్రంథాలయోద్యమమునకు ఇచ్చుటకు ఈ సభవారు ప్రార్థించుచున్నారు.

తీర్మానమును గాడేపల్లి సూర్యనారాయణశర్మ, కోన వేంకటరాయశర్మగార్లు బలపరచుచు మాటలాడిరి. తదనంతరము తీర్మానము సభవారిచే నంగీకరింపబడినది.

మండల కేంద్రగ్రంథాలయములు.

వై. వేంకటరావుగారీ తీర్మానము నుపపాదించిరి.

"ఏకప్రాంతమందున్న గ్రంథాలయములు అన్యోన్యసహాయకరములుగా నుండుట ఉద్యమముయొక్క ప్రాశస్త్యమునకును, సౌష్టవమునకును, ఆర్థికస్థితికిని మిక్కిలి సహాయభూతముగా నుండును గనుక ప్రతిజిల్లాకును కేంద్రగ్రంథాలయము లేర్పడి ఆయాప్రాంతములయందు గ్రంథాలయోద్యమ ప్రచారణపనిని నిర్వహింపవలయు"నని ఈ సభవారు ఆంధ్రలోకమున కుద్బోధించుచున్నారు.

పుసులూరి కోదండరామయ్య, బూదూరు రామానుజులురెడ్డి, సి. వి. రంగం శ్రేష్ఠి గార్లు తీర్మానమును బలపరచుచు మాటలాడిన పిమ్మట అందఱచే నంగీకరింపబడినది.

తీ ర్మా న ము లు

మే నెల 21:—సప్తమాంధ్ర దేశ గ్రంథాలయ సభ నేడు మధ్యాహ్నము మరల సమావేశమైనది. చిలుకూరి వీరభద్రరావు పంతులుగారు అధ్యక్షత వహించిరి. ఆంధ్రమండలములోని గ్రంథాలయములనుండి వచ్చిన ప్రతినిధు లనేకులు సభ నలంకరించిరి.

సభలో నీక్రింది తీర్మానము ... ము లైనవి.

గ్రంథాలయసభ.

పిఠాపురము నివాసులు గాడే... నారాయణ శర్మగా రీక్రింది తీర్మా... పాదించిరి.

ఆంధ్రదేశ గ్రంథాలయ సభ... రము ఆంధ్రమహాజనసభ రాష్ట్రీ... కాక ప్రత్యేక స్థానమున జరుగు... నని ఈ సభవారు తీర్మానించుచు...

తీర్మానమును తాడిమేటి కుటుంబశాస్త్రి (నిడుదవోలు) బెల్లంకొండ రాఘవరావుగార్లు బలపరచిన యనంతరము అందరిచే నంగీకరింప బడినది.

### రాబోవు సభ.

"రాబోవు సంవత్సరమున గుంటూరు మండలమున జరుపవలయు నని యీసభవారు తీర్మానించుచున్నారు."

తీర్మానమును కుప్పా శ్రీరామశర్మగారుపపాదించిరి. శరణు రామస్వామి చౌదరి, చట్టి నరసింహారావు, బెల్లంకొండ రాఘవరావుగార్లు బలపరచిరి. తీర్మాన మందరిచే నేకగ్రీవముగా నంగీకరింపబడినది.

### కార్యనిర్వాహకులు.

"ఆరవ ఆంధ్రదేశ గ్రంథాలయ సభలో జరిగిన యెన్నికల ప్రకారమే ఆంధ్రదేశ గ్రంథాలయ సభకు ..కారులును సభ్యులును ఉండుటకును, అవసరమైనచో వారలు ఇతరులను జేర్చుకొనుటకును ఈసభవారు సభ్యుల కధికార మిచ్చుచున్నారు."

ఈతీర్మానమును గాడేపల్లి సూర్యనారాయణశర్మగారుపపాదించిరి. తాడిమేటి కుటుంబశాస్త్రిగారు బలపరచినపిదప సభ్యులందరు నామోదించిరి.

### రిజిస్ట్రేషను.

కోన వెంకటరాయ శర్మగారీక్రింది తీర్మానము నుపపాదించిరి:—

ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘమును 1850 వ సం॥పు 21 వ ఆక్టు ప్రకారము రిజస్టరీ చేయుటకును, దానికి సంబంధించిన కాగితములు జిల్లారిజస్ట్రారువద్ద దాఖలుచేయుటకు సంఘకార్యదర్శిగారగు అయ్యంకి వేంకటరమణయ్యగారి కధికార మిచ్చుటకును, ఈ సభవారు తీర్మానించుచున్నారు.

ఇది వరకు ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘమునకు చేయబడి, అచ్చొత్తించి ప్రచురింపబడిన నియమములను ఈ సభవా రంగీకరించుచున్నారు.

తీర్మానమును చట్టి నరసింహారావుగారు బలపరచిన యనంతరము అందరిచేతను అంగీకరింపబడినది.

### సేవకసంఘనిర్మాణము.

అయ్యంకి వేంకటరమణయ్య పంతులుగారీ తీర్మానము నుపపాదించిరి.

ఆంధ్రదేశ గ్రంథాలయోద్యమమును బాలభటోద్యమమును ఆంధ్రదేశమందు వ్యాప్తము జేయుటకై సేవక సంఘము నొక దానిని నిర్మాణముచేసి అందు తగినవారిని సేవకులనుగా జేర్చుకొనుటకును, అవసరమైనచో ఆ సేవకులకు వేతనముల నిచ్చుటకును, ఇందుకు కావల.. ద్రవ్యమును సంపాదించుటకును ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘ కార్యనిర్వాహక సంఘమునకు ఈసభవా రధికార మిచ్చుచున్నారు.

..ర్మానమును సు॥ వెంకటనరసింహశాస్త్రి ..ము రామదాసు నాయుడుగార్లు బలపర..రుహాత అందరిచే నామోదింపబడినది.

### ..సంఘ పతకములు.

అధ్యక్షు.. ..పపాదించిన యీక్రింది తీర్మా..న మంగీకరింప..బడినది:—"ఆంధ్రదేశ గ్రంథాల..యోద్యమమున..దు కృషి చేయు సభ్యులకును సేవకులకును చిహ్న..ముగా నుండుటకు, సరస్వతీ విగ్రహము..లో గూడిన పతకములను తయారు చేయి..ంచి సభ్యులకును సేవకులకును మూల్యమునకై ..పంచి పెట్టుటకు కార్యనిర్వాహక సంఘమువా..రికి సభవా రధికార మిచ్చు..న్నారు.

అధ్యక్షులకు వందనములు సమర్పించుటతో సభ ముగిసినది. గుంటూరువారి ఆహ్వానము ననుసరించి రాబోవు సభ గుంటూరు మండలమున నొకచోట జరుగును.

---

# చిన్న కథ.

మేమంతా ఒక పార్టీగా బయలుదేరి పోతున్నామట; అడవులు దాటి వెళ్ళాము. కడకు ఒక మైదానము చేరాము. అక్కడనుంచి యిక దారిలేదు. ఎట్లాగు బాబూ అని ఆలోచిస్తూ వుండంగానే మాకాళ్ళక్రింద భూమి సళ్ళు వదిలింది. చూస్తుండగానే భూమిబద్దలయి సొరంగం కనిపించింది. సొరంగంలో దూరి వెళదామని బుద్ధిపుట్టింది. సరే అంటే సరే అన్నాము. సోపానమువరుస ఒకటి కన్పించింది. దానివెంట లోనికిదిగి యెక్క-పాతాళలోకములోనికి పోతున్నట్టుగా పోయి నాము.

పాతాళదేశమో మరేమో తెలియదుగాని ఒక క్రొత్తదేశమునకు మట్టుకు మేము వెళ్ళాము. అక్కడ యేవో చిత్రాలుగలవని మాఆశ. కోడికూతలువింటామో కుక్కమూతి మనుష్యులను చూస్తామో, అని అనుకుం వెళ్ళాము. అయితే అక్కడ యేమిచూశా కొన్నారు. కుక్కమూతి మనుష్యులన డలేదు. మనవంటి రెండుకాళ్ళ మనుష్యులే యున్నారు. ఆమనుష్యుల విషయమై ఒక చిత్రముకలదు. వారంతా కవిత్వము వ్రాసే వాళ్ళు. ఆదేశమందు కాలుపెట్టగానే కవిత్వము వాసనకొట్టినది. కొంతమంది గంటాలతో కవిత్వము వ్రాస్తున్నారు. వీరు వ్రాసేది తాటాకుమీద. వీరినిచూస్తే భయవేసింది. భీకరంగా బొట్లుపెట్టారు. మడికట్టుకొని కవిత్వము వ్రాస్తూన్నారు. కాయితంమీద కలంపెట్టి వ్రాయకూడదా అన్నాము. ఆహా! వచ్చారో యి, కాయితంమీద కలంపెట్టివ్రాసి కవిత్వము పాడుచేయటానికి తలుచుకున్నారా నాయినా! అన్నారు. అట్లా ఎప్పటికి వ్రాయకూడదు. పూర్వులువ్రాసినట్లే గంటంతోనే వ్రాయాలి. తాటాకుమీదనే ఉండాలి అన్నారు.

ఇంకొకచోట కొంతమంది పద్యాలు అల్లుతున్నారు. అనేకచిత్రాలుగా అల్లుతున్నారు. కొంతమంది పద్యాలతో ఒంటిస్తంభంమేడ కడుతున్నారు. అంటే ఏమిటంటే ఒక్కసమాసంతో పద్యంఅంతా అల్లివేయుటంట!

ఇంకాకొంచెము దూరము వెళ్లేటప్పటికి కొంతమంది కాయితంమీద కలం పెట్టి వ్రాస్తున్నారు. వీళ్లను చూస్తే కాస్త సంతోషం వచ్చింది. వీళ్లకవిత్వం కూడ వాళ్లకవిత్వం లాగవున్నది. కాని కొంచెము మంచివాసన కొడుతున్నది. అక్కడనుంచి బయలుదేరి వెళ్ళాము. ఇప్పుడు చిత్రంజరిగింది. కాగితంమీద కలంతో కవిత్వంవ్రాస్తున్నారు. మాలు లేచివచ్చినవి. "బ్రదికాంరా బాబూ మనవాళ్ళను కలుసుకున్నాము" అన్నాము. చేతులు చేతులుకలుపుకొన్నాము. ఒకరిచేయి ఒకరుగట్టిగా నొక్కారు. ఇప్పటికి తెలుగుభాషలో కవిత్వం వ్రాసేవారు కనపడ్డారు. సంతోషం యెక్కువై సంగీతములోనికి దిగింది. ఒకరు రాధాగీతం పాడారు. మరొక్కరు నల్లమేఘాలమీద పద్యాలుపాడారు. ఇంకొకరు "అక్కయ్యతో ఆడుకుంటానే" అనేకీర్తన పాడారు. తెలుగు భాషలో పాడిన కీర్త..

పద్యాలు ఎందుచేతో ఆంధ్ర భాషలో సమాసనహితంగా గంభీరంగా వ్రాసిన పద్యాలకంటె రుచించినవి. హృదయ తంత్రులమీద పోయి తగిలినవి. అక్కడ గానం ఆరంభించినది. మనస్సు పరవశం అయిపోయినది.

II

ఇట్లా తెలుగు భాషలో కీర్తనలు పాడుచూ బయలుదేరి వెళ్ళగా వెళ్ళగా ఒక పెద్ద భవనము కనుపించింది. ఆభవనము అంటే అన్ని మేడల మిద్దెల వంటిదికాదు. ఇనుప దూలాలు లేవు. సున్నపు గోడలు లేవు. పెద్దపెద్ద చెట్లలన్ని గోడలక్రింద ఏర్పడ్డయి. నల్లని మేఘసమూహము ఆ భవనానికి పైకప్పు అయింది. ఇటువంటి వింత గృహం కనుపించే సరికి మాకందరికి ఆశ్చర్యము వేసింది. ఎప్పుడు యిటువంటి వింతయిల్లు కని యెరుగను సరే అనుకున్నాము. ఈ యింటిగేటు ఎక్కడో చూద్దామని బయలుదేరాము. కొంత దూరము వెళ్ళేటప్పటికి గేటు కానవచ్చింది. గేటులోవున్నది ఎవరనుకొన్నారు, ఒక దేవకన్య. మమ్ములను చూచి "మీరెవ్వరు" అని అడిగింది. మేము "నీవెవ్వరు" అన్నాము. "నేను దేవకన్యను, నా పేరు సూర్యకిరణి, యిక్కడ కవితా కన్యకు నేను పరిచారికను." అన్నది దేవకన్య. "మేము మనుష్యులము, ఆమెకోసము వచ్చాము" అన్నాము మేము.

కవితాకన్య అక్కడ నిద్రపోతున్నది. కొన్ని యేండ్లనుంచి ఆమెకు నిద్రే. మమ్మల్ని దేవకన్య లోపలికి పోనిచ్చిందికాదు. మీసరుకుచూపిస్తే నేగా... పోనియ్యనన్న... ఒకరి ము... చూ... జేబుల్లో... నా సరకన్నాడు. "ఇంతేనా యింకేమిలేదా" అన్నది ఆమె. "ఇంతకంటె మరేమికావలె, మరేమిలేదు." అని అన్నాడు.

ఆ జేబులో కాయితం ఒకటిపైకి కనుపిస్తూంది. అదేమి అని ఆమె సంజ్ఞచేసింది. అదేమిలేదు అదొక చిన్న పద్యం "ఎవరు" అని దానిపేరు అన్నాడు. ఓహో "ఎవరు" వ్రాసిన మహానుభావుడవు నీవేనా వెళ్ళు వెళ్ళుమని ఆయనను లోపలికిపంపింది. తరువాత వాళ్ళుకూడా తమ సరుకు చూపించారు. వారు యేమి చూపించింది నాకుజ్ఞాపకము లేదు. కాని వాళ్ళంతా యెట్లాగో లోపలికి వెళ్ళగలిగినారు. ఇక నేను నిల్చా. నాదగ్గర యేమి సరకులేదు. ఒకపద్యమైనా అల్లలేను. మాటకారిని గాను ఆమెను డంగు చేసి లోపలికి వెళ్లటానికి. లోపలికి వెళ్లి కవితాకన్యకు నమస్కారం చేయాలని కుతూహలంగా ఉంది. పోనియ్యమని ఆమెనెంతో బతిమలాడ, ససేమిరా పోనియ్యనని ఆమె పట్టుపట్టింది. ఏమయినా సరకువుంటేనే కాని కవితాకన్య నిద్రపోతున్న భవనములోకి ఆమె పోనియ్యదు. నాకు విచారం వేసింది. దగ్గర దగ్గర యేడ్పుకూడా వచ్చింది. బిక్కముఖం వేసుకొని వాళ్ళను లోపలికి పోవటంచూచా. ఒకరు తరువాత ఒకరు అంతాలోపలికి వెళ్లారు.

III.

నాకు ఏమీతోచిందికాదు. ఏలాగా బాబూ అని అటూయిటూ తిరుగుతున్నా. అక్కడ ఒక కిటికి కనుపించింది. అందులోనించి తొంగిచూచ. నాకు అమిత సంతోషం వేసింది, ...డ నాకు యేమికనపడ్డదను కొన్నారు. ...న్య నిద్రపోతున్న చోటు, మావాళ్లు. ...పించారు.

కవులు, భాగవతకారుడు, పెద్దన, మాదన, శ్రీనాధుడు మొదలైనవారు అంతావున్నారు. మావాళ్ళను చూచి వారు ఆధునిక కవులని గ్రహించారు. ఒకచిరునవ్వు నవ్వారు. వారిని చూచి మనవాళ్లు నమస్కారంచేసారు. కాని ముఖాలు తెల్లబడ్డయి. తెలుగు కవితాకన్యను తీసుకొని వెళ్లుటకు వీరు సహాయం చేయరని వారి భయం.

వీరుగాక, యిందాక మడిగట్టుకొని కవిత్వం వ్రాస్తున్నవాళ్ళు, కలంతో వ్రాస్తున్నవాళ్లు అంతావచ్చారు. మేముకూడా కవితాకన్యను తీసికొని వెడతానికి వచ్చామన్నారు ఇప్పుడు రెండు పార్టీలుగా తేలాము. పూర్వపు కవులంతా తమాషాచూస్తున్నారు.

ఇప్పుడు తమాషాజరిగింది. మడిగట్టుకొని కవిత్వంవ్రాస్తున్నవాళ్లంతా యిప్పుడు తమ విద్య కనుపర్చారు. పద్యాలు చదివారు. సమాసాలు ఆమెపై విసిరారు. గంభీరంగా ముక్కుబిగబట్టి కవిత్వంచెప్పారు. కాని ఆమెకు రుచించలేదు. ఆమె లేవలేదు. చివరకు 'అనుగ్రహించకమ్మా తల్లీ! మాయందుదయ యుంచిలేవమ్మా' అని పలికారు. చివరకు విసుకు పుట్టి ముఖాలు వేలేశారు. చూశారుకారు, వాళ్ళముఖాలు. ఎన్నిఏండ్లో ప్రయత్నంచేసి ఊరుకున్నారు.

మనవాండ్లు యిప్పుడు మేముకూడా ప్రయత్నంచేస్తామన్నారు. కుడిప్రక్కన నున్న పూర్వపుకవులు, మడిగట్టుకొని కవిత్వం వ్రాసేవాళ్లు ఫక్కుననవ్వారు. మనవాళ్లు మాట్లాడలేదు. హృదయంమీద చెయ్యి వేసుకొన్నారు. పద్యాలు పాడటం మొదలు పెట్టారు. సమాసాలు ఆమెపై రువ్వలేదు. సమాసాలు రువ్వలేకకాదు, ఎక్కడ దెబ్బ తగ్గులుతుందో అనిభయం. మెత్తని, మనం మాట్లాడేపదాలతోనే కవిత్వం చెప్పారు. ఒకాయన రాధాగీతం పాడాడు. మరొకాయన నల్లమేఘాలమీద పద్యంపాడాడు. ఇంకొకాయన అక్కయ్యతో అనుకుంటానే, అనేకీర్తన పాడారు. మరొక్కరు మరొక్క పాటపాడారు. కవితాకన్య మనప్రక్కకుపొర్లి కన్నులు విప్పిచూచింది. వెంటనేజయజయశబ్దములు మ్రోగినయి. చిరునవ్వునవ్వి లేచి కూర్చున్నది ఆమె. వెంటనే మనవాళ్లు చేతులెత్తి నమస్కారంచేశారు. తల్లీస్వగృహమునకు రమ్మని కోరారు. తల్లిని మేనా ఎక్కించారు. వీరంతా మోస్తూ, "నేనువచ్చానమ్మ నేనువచ్చానే", అనేకీర్తనపాడారు. మైరా అమ్మోర్ని మైము అనేపాటపాడారు. ఓహోం, ఓహోం అంటూ తెలుగుదేశానికి తీసుకొనివచ్చారు.

---

## శ్రీ నారాయణతీర్థులవారు.

ఈనామమువారు పెక్కండ్రు కలుగ ... విశేష ... తోc దిలకిం

జేసి పాఠకులకుc దౌలుత కొంత

ము జనింపవచ్చునుకాని మరల

వానికథలు వినుటయం దత్యంతశ్రద్ధయు హెచ్చుకాఁజొచ్చెను. నాఁటనుండియుఁ 'దరంగములు' వానిసంప్రదాయములు వివరించుచు ముద్రించి ప్రోగసుచేయవలెనను వాసయుఁ బ్రబలుచునే యుండెను. కాని యది దీనార్థితము యెన్నఁటికిఁ బ్రసవోన్ముఖము కాదయ్యెను.

ఇంతలో నీనడుమ శ్రీవావిళ్ళ శాస్త్రిల వారు ఆత్రుప్పాను కాగితములరోఁత పోఁగొట్టి 'కృష్ణలీలాతరంగిణి'ని నేత్రపర్వముగా పడిమార్చి ముద్రింపించినారు. చూడముచ్చటగానున్నది. తెలుఁగున టీకయు నొకటి శ్రో॰డు చేసినారు. ఐనను 'నారాయణతీర్థు'ని ప్రశంసా లేశమేనియు నందు లేకపోవుటయేకాక కర్ణాటసంగీతమునఁ దీర్థులవారికిఁ గల పరిచితియు, రసభావభరతాభినయములలో వారు చూపఁగలిగిన నైపుణ్యమును, నృత్తగీతాదులకు వారొసంగినమార్పులను, ఆధ్యాత్మికపుఁ బదవులలో వా రేపుంతను మెలఁగినదియు మున్నగువానింగూర్చి యవశ్యాపేక్షణీయములయిన పెక్కువిషయముల వివరణ మందు కానఁబడదు. అనుపదము సవరణలు చాల కోరుచునే యున్నది.

ఆంధ్రులలో "విజయనగరరాజ్యము"సన్నగిలినపదపట విద్యోపజీవులు తదీయులగు'తంజావూరి' తెలుఁగునాయకుల నాశ్రయించుకాలమునఁ బోయి యరవదేశమునఁ దమపాండిత్యప్రభావాదులచే గడనగాంచుచుండినవారి వంటివారే మన'నారాయణతీర్థులు'. పరమపావనుఁడైన యీతని పూర్వాశ్రమచరిత్ర మంతగాఁ దెలియదు గాని, యంతిమమున వీరు 'తంజావూరు' జిల్లా వరహూరిలో వసించుచు నందే సిద్ధిపొంది బ్రహ్మీభూతులయినారు. ఇప్పటికిని నచ్చో వారి సమాధికలదు.

ఆదేశమువారుసయితము నిర్వివాదముగా నొప్పుకొనుచున్నందునను, మాతృప్రేమచే వీరాంధ్రమున 'చిందుపదములఁ'గూర్చుట మున్నగు ధర్మములంబట్టియు నీయనయుఁ డాంధ్రపుత్రుఁడనుట నిక్కమే; కాని, యేప్రాంతము వారో నిదర్శనపూర్వముగా చెప్ప వలనుగాకున్నది. మాసీమకు ముఖ్యసంగీతవిద్వాంసులును నాకుఁ జిరమిత్రులును, సంగీతగురువులునైన ధేనువకొండ చిన్నయపంతులుగారీయన 'శ్రీకాకులము' చుట్టుపట్లవారనుచున్నారు. కాని యది నాకంతగా నచ్చుటలేదు.'కృష్ణలీలాతరంగిణి' వ్యాప్తిఁగాంచినచోటులలోనెల్ల మా"ఒంగోలు" చెంతల హరిదాసులపాట స్వతంత్రమై జీవము గలిగి వైలక్షణ్యము చూపుచు నెక్కువ రుచ్యముగానుండుటయు, భాగవతు లెల్లరును నిదియే నారాయణతీర్థుని సరియగుపక్కి యనుటయు మున్నగునవి కారణములుగా నీయన "ఒంగోలు, అద్దంకి, కనిగిరి" ప్రాంతములవాఁ డయి తీరుననునమ్మికగలవారితో నేను నేకమగుచున్నాను. యతియైనందుననోఏమో (చూచినంతవఱకు) వీరు తమగ్రంథములలో కులగోత్రాదికము పేర్కొనరైరి. ఒకవేళ తిరుపతి తాళ్లపాకవారికి వీరికి నేమేని సంబంధ కలియునేమో విచారింపవలసియున్నది.

తీర్థులవారికడపటిమనుగడంగూర్చి "చోళరాజ్యము"వారు, అందును 'వరహూరి'వారీ క్రిందిరీతిగాఁ జెప్పుచున్నారు.

"మూడేండ్లకు ఇంకను పూర్వమే 'ఆంధ్రదేశము'నుండి పరివ్రాజకులయిననారాయణతీర్థులవారు, దేశాటనము సేయుచు 'చోళమండలము'న కేతెంచినారు. 'చోళదేశము'లో (తంజావూరిపడమట పదిమైళ్లదూరమున) "కాడమురిటి"(అచ్చోనొకఋషి తపః ... చేకొను

చుండగాఁ గావేరి త్రెంపుకొని క్రొత్తపాయ బడి పోవుచుఁ గమండలు వెగురఁదన్నుకొని పోయినందున నాపేరు వచ్చెనఁట.) యనుకావేరిపాయకు దక్షిణపంచున నున్న "భూపతిరాజపుర"మను నగ్రహారము గాంచి మిగుల ముఱియుచు నచ్చోఁ గొంతకాలము వసింపఁజూచిరి. కేవలము దాని గ్రామణీయకతయే అందులకు కారణము గాదు. తీర్థులవా రప్పుడు దుర్భరమైనకడుపునొప్పిచేఁ నలుఁగుచుండి దానిం బోకార్చుకొన నిష్టదైవమైన వేంకటేశ్వరుని ధ్యానించుచుండిరి. తురకదొరలయలజడిలోఁ 'దిరుపతి' వేంకటేశ్వరుని విగ్రహముం దెచ్చి చెరుపకుండ నచ్చో (భూపతిరాజపురపు వేంకటేశ్వరాలయములో) దాఁచినా రన్న వినుకలిగూడ నాస్థలమున వారికి మిక్కిలి మక్కువ యగుటకుఁ గారణము. (నేఁటికిని ఆతెచ్చినదే యిది యనఁబడు మిగుల వర్చస్వంతమైన విగ్రహమొకఁ డందు గలదు) 'భూపతిరాజపుర'పుదేవాలయములో భగవద్ధ్యానము సేయుతఱి నొకనాఁడు 'నారాయణతీర్థుల'వారికి శ్రీకృష్ణుఁడు వరాహరూపమునఁ గలలో నగపడెను. అంతనుండియు నానొప్పు దీఱి వారు స్వస్థులయిరి. అందువలననే "భూపతిరాజపురము"ను వరాహపురమని మార్చి పిలుచుచు నా నిర్వాణము వా రందే కడపిరి. (ఇప్పటికిని వేంకటేశ్వరాలయప్రాకారమధ్యముననే 'నారాయణతీర్థుల' సమాధియుఁ గలదు.) అందుండియే తీర్థులవారు 'కృష్ణలీలాతరంగిణి' రచియించినది. ప్రథమతరంగముననే వరాహపురివేంకటేశ్వరునిఁ బాడినారు. 'తరంగములు' చేసి నారాయణతీర్థులవా రందుఁ గలభరతాదిసంప్రదాయము లెల్లను కొందఱుశిష్యులఁ జేరఁదీసి నేరిపినారు. అందులకుగురుతుగా ఆయూరి వేంకటేశ్వరోత్సవముల … ఈ భజనసంప్రదాయమువారే స్మార్తబ్రాహ్మణులు కొందఱు, గజ్జులుకట్టుకొని, చిటికెలు తంబుర యొక విధమగుకుల్లాయి మున్నగుపరికరములతో గోపీచందనధారులై కోణంగివేషములతో నాడుచుఁ బాడుచు దేవున కెదుర నూరేగుదురు. ముఖ్యముగా ఆకైంకర్యము నిమిత్తమే తీర్థులవా రట్టి 'కోణంగి పదములు' గూడ చేసినది. ఇదిగాక మఱియు నా వేంకటేశ్వరాలయమున వీరు కావించినయేర్పాటు లనేకములు కలవు. అవియన్నియు నేఁటికిని బీఱుపోకుండ చెల్లుచు నేయున్నవి." ఈ 'భజనఖత్తు' బ్రాహ్మణులందఱును ఉంఛజీవనులయి సంకీర్తనము పాడికొనుచుండుటయే పరమార్థముగాఁ దలఁచెదరు.

తీర్థులవారి తెలుఁగుపదములు వారితరంగిణితోఁ బాటు అరవదేశపు గ్రంథ లిపిలో ముద్రితములయి యున్నవి. మఱియు వీరు రచించిన "హరిభక్తిసుధార్ణవము"ను (సంస్కృత) మహాకావ్యము భక్తిశృంగారముల కుమ్మలించునది చెన్నపురపు "ప్రాచ్యలిఖితపుస్తకభాండారము" న గలదు. పదునాలుగు కల్లోలము లం దున్నవి. అసమగ్రమేమో. ఇది వారే నిర్మించినా రనుటకు గుఱుతుగా నందు కల్లోలాంతములలో "నారాయణతీర్థవిరచితే"యని యుండుటయే కాక "కృష్ణలీలాతరంగిణి"లో నున్నట్టి "హిమగిరితనయాపత్యం హేమాచలచాపసముదితం తేజః——". అను విఘ్నేశ్వరస్తుతి శ్లోకమే ముఖాలంకారముగా నందు నరుకఁబడినది. కవితగూడ తరంగిణి దానివలెనే లలితతమమయి మధురమధురముగా నున్నది.

'తరంగములు' సంస్కృతగేయము. 'సుధార్ణవము' సంస్కృతమహాకావ్యము. పదములు తె… నారాయణతీర్థుల

గ్రంథములు మఱి యున్న వేమో యే నెఱుంగను.

ఒకవేళ జయదేవునితోఁ దూఁగఁజాలఁడేమో కాని ఆ వెనుకటివారిలో నింతటి గానశాస్త్రప్రవేశము గలిగి యిట్లసదృశముగా సంస్కృతమునఁ గవనము చెప్పినవాఁడు మఱి లేఁడు. బహుశః ఈయనకుఁ జయదేవునిఁ బోలవలయు ననునాస యుండిన నుండవచ్చు నని యూహించెదను. అందులకుఁ దగినవాఁడు మాత్ర మగును.

'కృష్ణలీలాతరంగిణి' 'తంజావూరు' మొదలుకొని 'విశాఖపట్టణము'దాఁక వ్యాప్తిఁగాంచినది. ఇంచుమించుగా నే నన్నిసీమలవారి పాటయు వినియున్నాను. కాని యందు "ఒంగోలు" హరిదాసులు గడించిన ప్రశస్తి మఱి యెవరికిని లేదు. అని నేనెక్కుఁడనుటకాదు. ఈభజనపరులలోనివారయిన ద్రావిడులే అనుక్షణము మెచ్చుకొనుచుందురు. ఆ గజ్జెవరుసలు, ఆమృదంగపుదరువులు అన్నియు క్రొత్తవే. ఇదిగాక వీరిముతాలుఁగూడ నితరాపేక్షచే నీచోట హెచ్చుగానున్నవి. 'తరంగకాలక్షేప'మిప్పుడు చల్లారినదిగాని మునుపటివారిలో కృష్ణదాసుగారినృత్తము, చిమట రంగయ్య మద్దెల, రామాయణమువారు చదలవాడవారల రాగతాళప్రజ్ఞలు జగద్విదితములు.

నిజముగా నది చూడనివారికి నేత్రవాయునది యతిశయోక్తిగాఁ దోపవచ్చుగాని ఆమేళములోఁ బోయి కూర్చుండెదమేని, నృత్తము చేయువాఁడు గజ్జెలకాళ్ళతో రంగమున నిలిచి యాడుచో నప్పు డప్పుడు వాని చిత్తము వచ్చినపుడెల్ల పాదమటు తలక్రిందుగాఁ బెట్టి, తాళశ్రుతులతో మేళవించి బొటనవ్రేలనీడ్చెడి యీడ్పులలో గలుగు రవరవలు మువ్వకొక వైకుంఠముచొప్పున చూపించును. ఇఁక నృత్యము కడముట్ట వర్ణింప నా తరమా. మిగత కర్ణాటకగానములో నరవ లిప్పు డుత్తమోత్తములుగా నున్నను ఇందుమాత్రము వీరి పొంకము కుదురలేదు. "క్రొత్తపల్లి, ఒంగోలు, అద్దంకి, నిడుమానూరు, క్రొత్తపట్టణము" లలో నీతరమువారు పలువు రుండిరి.

తీర్థులవారిది భజనప్రధానమైన యద్వైతము. ఈయన శివకేశవుల నఱలేక కీర్తించెను. గ్రంథమింకను పెరుగు నని వారిగ్రంథముల నుండి ప్రమాణములు చూపను. విష్ణువే పరతత్త్వమని నమ్మకముతోఁ గీర్తించినను విభూతిమత్తెల్ల భగవదంశలే యని తన్మయత్వము చెందు నుత్తమాద్వైతభావనుఁడు. ఈయనను గూర్చియు, ఈబాణిని గూర్చియు ననేక చిత్రకథ లున్నవి అవసరమైనప్పుడు వాని వివరించెదను.

పరమ భాగవతవర్యుఁడును, అప్రతీపగానవేత్తయు, మహాపండితుఁడునైన యీజీవన్ముక్తుఁడు శ్రీమన్నారాయణతీర్థపాదుఁడు బహుదినము లాంధ్రులకు కనుమఱు గయి నేఁడు పొడచూపెను. ఈవిషయమునఁ జాల చెప్పవలసి యున్నను గ్రంథవిస్తరభీతిచే నిప్పుడు విరమించుచున్నాను.

ఎటు బోయినదో యీ యనఘుని ప్రతికృతి తంజావూరు రాజభవనమునఁ జేరి యుండెను. అప్పు డిది సంతరించినవా రెవరో యెఱుగను. కాని తరువాత నిది యిప్పు డీప్రతిబింబమును మనకొసఁగిన లక్ష్మణశాస్త్రి భరతశాస్త్రులపితామహులును, . ఈభజనసంప్రదాయమునకుఁ జేరినవారునైన వరహూరి గోపాలభాగవతులవారు సంగ్రహింపఁగా నావంశమువారు పుత్రపౌత్రపారంపర్యముగా దేవతార్చనామందిరమునఁ బెట్టి పూజించు

చుండగా నాకుఁ జేకుఱినది. ఇంత దుర్లభార్థము నాకొసఁగిన పయి లక్ష్మణశాస్త్రిగారికిని, భరతశాస్త్రిగారికిని వందనశతములు.

ఇది నా కెఱుకవడి దాదా పౌక సంవత్సరమయినను అదిగో యిదిగో అనుచుఁ గాలము త్రోయుచుండగా నావలన నీసంగతి విని ప్రకటించినదాఁక విడువక నన్ను పలుమాఱు పురికొల్పినమామిత్రులు నాయప్రోలుసుబ్బారావుగారి కెంతయుఁ గృతజ్ఞుఁడను.

విజ్ఞులిది పరికించి ఇంకను గలవిశేషముల నెఱుకుచు లోపములు సవరించి నాయప్రౌఢతకుఁ గినియక మన్నింప వేడుచున్నాను.

పంచాగ్నుల దక్షిణామూర్తిశాస్త్రి.

# భరతమాతృస్తుతి.

భరతమాతరో! నీయందుఁ - బ్రబలినట్టి
సతుల సౌభాగ్యగరిమయు - సాటికలదె
లలిత సత్యవ్రతంబున - నలరినట్టి
చంద్రమతి కిల నే కాంత - సాటివచ్చు
ప్రాణపతి బాసి కష్టంబు - లందినట్టి
జానకీదేవి కేదేవి - సాటివచ్చు
ఇల త్రిమూర్తుల శోధన - లందు నిల్చి
న యనసూయ కేసతి సమానముగ నిలచు
ననుదు రావణుని వరించి - నట్టి పూత
చరిత మండోదరికి లేదు - సాటి గరిత
పౌరుషాభిమానంబుల - పరువు నిలుపు
సతికి సంయుక్త కేసతి - సాటిగలదు
ప్రబలవేదాంతమందు న - పారమైన
దివ్యరసమును గ్రోలిన - తీవబోడి
"మీర"మీరంగ గలదొక్కొ - మేటి బోటి
రామకథ పద్యకావ్య మే-రామ వ్రాసె
నట్టి మొల్లకు ప్రతి నిల్చు - నతికలదె
ఘూపు దువ్వంతు నేయింతి- రూప పటము
వ్రాసె నట్టి శకుంతల - పరమసాధ్వి
మించు మించుబోడియె లేదు - మెలత లందు
భరతమాతరో నీయందు - బ్రబలినట్టి
సతుల సౌభాగ్యగరిమయు - సాటి కలదె
ఇట్టి పూబోండ్లు వేనవేల్ - పుట్టిరమ్మ
యతులసౌభాగ్యగరిమ నీ - కబ్బె నమ్మ
వన్నెకెక్కిన పరదేశ - వనిత లెల్ల
మమ్మ నీపుత్రికల జేయు - మమ్మ యనును
కీర్తి నీపాలి ధనమని - కేరి పలుకు
యలరు నీబోండ్లె యాదర్శ - మంచు బలుకు
భరతమాతరో నీకట్టి - భాగ్య మబ్బె
నంత మానుము సతి! భాగ్య - వతివి గమ్మ
సర్వసౌభాగ్యసంపదల్ - సంభవించు
భరతమాతరో! నీయందు - బ్రబలినట్టి
సతుల సౌభాగ్యగరిమయు - సాటి కలదె!

—కోటమర్తి చినరఘుపతిరావు.

# బాలభట గ్రంథములు

భారత బాలభటసంఘముయొక్క ఆంధ్రశాఖవారిచే ప్రకటింపఁబడినవి.

౧ "బాలభటులమైయుండు టెందుకు ?" బాలభటోద్యమమునుగూర్చి తెలిసికొనగోరువారందఱును ఈ గ్రంథమును తప్పక జదువవలెను. ఈ యుద్యమమునుగూర్చిన విషయములన్నియు యిందు విపులముగా దెలియఁజెప్పఁబడియున్నవి. ఆంధ్రరాష్ట్రీయసైన్యాధిపతియగు అయ్యంకి వేంకటరమణయ్యగారిచే వ్రాయఁబడినది. వెల ౦-౧-౦ మాత్రమే.

౨ "బాలభటపటాలములనుగూర్చుటెట్లు?" ఒక గ్రామమందు క్రొత్తగా బాలభటపటాలములను కూర్చదలచువారందఱును దీనిని తప్పక పఠింపవలెను. అందులకు గావలసిన అనుభవపూర్వకమగు విషయములెన్నియో యిందు దెలుపఁబడినవి. ఆంధ్రరాష్ట్రీయ సైన్యాధిపతియగు అయ్యంకి వేంకటరమణయ్యగారిచే వ్రాయఁబడినది. వెల ౦-౧-౦ మాత్రమే.

3 "బాలభటుని తరిబీతు-ప్రాథమిక పరీక్ష." ప్రాథమిక పరీక్షయందు త్తీర్ణుఁడగుటకు గావలసినంతవఱకు బాలభటుఁడు నేర్వవలసిన విషయములన్నియు యిందు విపులముగ వ్రాయఁబడి యున్నవి. ఆంధ్రరాష్ట్రీయ ప్రధానసైన్యాధిపతియగు అయ్యంకి వేంకటరమణయ్యగారిచే వ్రాయఁబడినది. వెల ౦-౨-౦ మాత్రమే.

౪ "జాతీయ కీర్తనలు". బాలభటులు అత్యవసరముగా నేర్వవలసినవన్నియు యిందున్నవి. ముద్దులమూటగట్టు రెండుపటములతో నొప్పారుచున్నది. వెల ౦-[illegible] మాత్రమే.

౫ "బాలభటుని కవాతు-అక్షరావధానము" ఈ గ్రంథమును బాలభటులందఱును దగ్గర నుంచుకొనిన ఈ రెండు విషయములందును అప్పుడప్పుడు గలుగు సందేహములను దీర్చుకొనుటకు మిక్కిలి సహకారిగ నుండును. వెల ౦-౧-౦ మాత్రమే.

అచ్చునగుచున్న గ్రంథములు:—౧ బాలభటుని యాటలు. ఆంధ్రరాష్ట్రీయ సహాయసైన్యాధ్యక్షులగు కావలి శంకరరావుగారిచే వ్రాయఁబడినది.

౨ బాలభటుని తరిబీతు-మధ్యమతరగతిశిక్ష. 3 బాలభటుని తరిబీతు-ఉత్తమతరగతిశిక్ష. ౪ బాలభటోద్యమము-ఇంతవరకు జరిగినపని.

చిరునామా:—భారత బాలభటసంఘము, బెజవాడ.

---

# ప్రకృతి

ఆరోగ్యవిషయిక మాసపత్రిక.

సం॥చందా రు 1-0-0 మాత్రమే. చందాదారులకు "ఋషిజీవనప్రకాశ"మను పుస్తకముచితము. ఇందుసకలవ్యాధులకు సులభములును నిరపాయకరములునగు ప్రాకృతచికిత్సాపద్ధతులును, యోగవిషయములును, ప్రధానవిషయములనుగూర్చిన వ్యాసములును, ఆరోగ్యవృత్తాంతములును, వైద్యవిషయికప్రశ్నోత్తరములు, నవలలు, ప్రహసనములు, సంభాషణలు, మున్నగునవి ప్రకటింపబడుచుండును. ఆరోగ్యముగోరువారలకు ముఖ్యముగా నిరౌషధ(జల)చికిత్సాభిమానులకత్యంతోపయుక్తము. కొద్దిప్రతులుమాత్రమే ముద్రింపబడుచున్నవి. త్వరపడుడు. చికిత్స, పథ్యము మున్నగు విషయములనుగూర్చిన శంకలకు పత్రికాముఖమున సమాధానములు ప్రకటింపబడుచుండును.

వలయువారు, నా[illegible]నుమయ్య, ప్రకృతిఆఫీసు, బెజవాడ అని వ్రాయవలయును.

# మంచి గ్రంథములెవ్వి?

౧ అందముగనున్నదా?
౨ మంచిభాషయందు వ్రాయఁబడెనా?
౩ మన జీవితవిధానమును తెలుపునా?
౪ మన జ్ఞానమును అభివృద్ధిచేయునా?
౫ మన వ్యవహారమునకు ఉపకరించునా?
౬ హితమును బోధించునా?
౭ సన్మార్గజీవితమునకు సాయపడునా?
౮ మన జీవితములను సారవంతము చేయునా?
౯ ఆప్తునివలె ప్రేమింపతగియున్నదా?

ఈ ప్రశ్నలన్నిఁటిని సంతృప్తిపరచు మంచిగ్రంథములనే పఠింపవలసినదని, ప్రథమ నెల్లూరుమండల గ్రంథాలయ ప్రతినిధుల మహాసభకు అగ్రాసనాధిపత్యము వహించిన

## వావిలకొలను సుబ్బారావు పంతులుగారు

తమ అధ్యక్షోపన్యాసమునందు సెలవిచ్చియున్నారు.

## అట్టి గ్రంథములు ఏవి?

## నవ్యభారత ఋషిపుంగవులగు

౧ లోకమాన్య తిలకుమహారాజు జీవితచరిత్ర ఉపన్యాసములు.
౨ మహాత్మా గాంధిమహాశయుని జీవితచరిత్ర ఉపన్యాసములు.
౩ లోకమాత ఆనీబీసెంటమ్మ జీవితచరిత్ర ఉపన్యాసములు.
౪ మహమ్మదాలీ జీవితచరిత్ర ఉపన్యాసములు.

## ఆంధ్ర కవిపుంగవులగు

నాచన సోమనాథుఁడు.
పింగళి సూరన్న.

## ఆంగ్లేయ వీరపుంగవుఁడగు

కిచనరుప్రభువు జీవితచరిత్ర.

ఈ గ్రంథములను వ్రాయుచున్న కవిపుంగవుల నామములు, వెలలు, దొరకుస్థలము — మున్నగు వివరములకై రాఁబోవు గ్రంథాలయ సర్వస్వముయొక్క ఈ పుటనే జూడుఁడు.

**మనసు ఫౌండేషన్**

**పుస్తకాల పరిశీలనాపట్టిక**

| | |
|---|---|
| పుస్తకం సంఖ్య | RSVM01 A 116 |
| పుస్తకం పేరు | [illegible] |
| తారీఖు | 7/6/21 |
| ముందు అట్ట | yes |
| వెనుక అట్ట | NO |
| మొత్తం పేజీలు | 47 |
| పెద్ద సైజు పేజీలు | NO |
| ఖాళీ పేజీలు | [illegible] |
| లేని పేజీలు | 1 to 88 |
| తయారు చేసినది | Sandhya |
| పేజీలు విడదీసినది | Sandhya |
| స్కాన్ చేసినది | Sandhya |
| పరీక్ష చేసినది | pragathi |
| పేజీలు సరిచూసినది | |
| బైండింగు చేసినది | |
| ప్యాకింగు చేసినది | |
| స్కాన్ చెయ్యనివి | |
| తప్పులు | NO |
| పరిస్థితి | good |